జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 91 విశాఖపట్నం | గురువారం 22 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# అదే నిర్లక్ష్యం !

## విభజన హామీలపై మారని కేంద్రం వైఖరి

### హెూంశాఖ సమావేశంలో విజ్ఞప్తులకే రాష్ట్రం పరిమితం




అమరావతి : రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో ఏమాత్రం మార్పురాలేదు. విభజన హామీలపై మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలోనూ అదే ధోరణితో వ్యవహరించింది. సాధారణ ఎన్నికలు సమీపిస్తు న్న తరుణంలో నిర్వహించిన ఈ సమావేశంలోనైనా కేంద్రం సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని ఆశించిన వారికి మళ్లీ నిరాశే ఎదురైంది. గతంలో మాదిరే మరోసారి విజ్ఞప్తులు చేయడానికి, వినతిపత్రాలు అందచేయడానికి రాష్ట్ర అధికారులు పరిమితమయ్యారు. ఈ సమావేశ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సోమవారం సుదీర్ఘంగా సమీక్షను నిర్వహించి, వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేసిన సంగతి తెలిసిందే. వీటిని కూడా పూర్తిస్థాయిలో అధికారులు సమావేశంలో ప్రస్తావించలేకపోయారని సమాచారం. దీంతో కొన్ని అంశాలను రాతపూర్వకంగా అందచేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, ప్రేమ చంద్రరెడ్డి, ఎస్ఎస్ రావత్, యువరాజు తదితరులు ఈ సమావేశం కోసమే న్యూఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే! అయినా, రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలను వివరించే అవకాశాన్ని కూడా కేంద్ర హెూంశాఖ అధికారులు ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలోని నార్త్ బ్లాక్లో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అజరు భల్లా ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. సిఎం సూచనల మేరకు ప్రత్యేక హెూదా అంశాన్ని అధికారులు మరోసారి ప్రస్తావించారు. విభజన కారణంగా ఆర్థికంగా జరిగిన నష్టాన్ని ఇప్పటికీ పూడ్చుకోలేకపోతున్నామని వివరించారు. పోలవరం నిధుల విడుదల జాప్యం లేకుండా వెంటనే విడుదల చేయాలనీ కోరినట్లు సమావేశానంతరం రాష్ట్ర అధికారులు తెలిపారు. హైస్పీడు రైళ్లు, రోడ్డు విస్తరణ అంశాల పైనా లిఖితపూర్వక వినతిని సమర్పించినట్లు వివరించారు. (మిగతా 2లో..)

# బీజేపీ వర్సెస్ వైసీపీ..

## ప్రభుత్వంపై వరుస ఆరోపణలతో దూకుడు పెంచిన పురంధేశ్వరి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై వరుసగా తీవ్ర ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురంధేశ్వరి. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జగన్ సర్కార్ టార్గెట్గా ముందుకెళ్తున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్న రోజే వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిర్ణయాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక అప్పటి నుంచి వరుసగా ఒక్కొక్క ఇష్యూతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ.. రాజకీయంగా ఇరకాటంలో పెడు తోంది. ఆంధ్రప్రదేశ్లో అధి కారంలో ఉన్న వైఎస్ జగన్ సర్కార్ పరిమితికి మించి అప్పులు చేస్తుందంటూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్కు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే పలు పథకాలకు సంబంధించిన నిధులను పక్కదారి పట్టిస్తున్నా రని ఆందోళనకు దిగారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభు త్వం ఇతర అవసరాలకు ఖర్చు పెట్టిందంటూ గవర్నర్ అబ్దుల్ నజీర్కు సైతం ఫిర్యాదు చేశా రు. సర్పంచ్లకు మద్దతుగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు కూడా నిర్వహించారు..ఇలా ఒక్కొక్కటిగా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్న పురంధేశ్వరి ఇటీవల కాలంలో మరింత స్పీడ్ పెంచారు. మద్యం అమ్మకాలు, ఇసుకలో భారీ అక్రమాలు జరుగుతున్నాయంటూ పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. కల్తీ మద్యం అమ్మకాలు చేస్తూ ప్రజల ఆరోగ్యం పాడు చేస్తున్నారంటూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. స్వయంగా మద్యం బాటిళ్లు పగుల గొట్టి పశ్చిమగోదావరి జిల్లాలో నిరసన తెలిపారామె. ఇక, ఇసుక అమ్మకాల్లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయంటూ తూర్పుగోదావరి జిల్లాలోని ఓ ఇసుక రీచ్ వద్ద హడావుడి చేశారు. ఇలా వరుసగా చేస్తున్న ఆందోళన లతో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా సీరియస్గా తీసుకుంది. (మిగతా 3లో..)

## ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో భారీగా పేలుడు పదార్థాలు, తుపాకీ లభ్యం..



విశాఖపట్నం, నవంబర్22: ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలు తగ్గుముఖం పట్టాయని అనుకుంటున్న సమయంలో.. ఆ సమాచారం భద్రతా బలగాలను ఉలిక్కిపడేలా చేసింది. అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న బలగాలకు.. అనుమానం వచ్చింది. ఒక్క క్షణం ఆగి పరిశీలించిన భద్రతా సిబ్బంది అక్కడ ఏదో ఉన్నట్టు గుర్తించారు. వారికి అక్కడ అనుమానాస్పద వస్తువులు, పరికరాలు ఉన్నట్టుగా నిర్ధారణ అయింది. అక్కడ సెర్చ్ చేసిన సిబ్బందికి మెటల్ డిటెక్టర్లు, బాంబ్ డిస్పోజల్ ఎక్విప్మెంట్ నుంచి ఇండికేషన్స్ వినిపించాయి. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి భద్రత బలగాలు. మరింత లోతుగా పరిశీలించగా ప్రమాదకర డంప్ లభించింది. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో భారీ మావోయిస్టు డంప్ స్వాధీనం చేసుకున్నారు భద్రత బలగాలు. (మిగతా 2లో..)

## 26 న ప్రధాని మోడీ తిరుమల కు రాక



తిరుపతి : దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 26 న తిరుమల పర్యటన కు రానున్నారు. అధికారిక సమాచారం ప్రకారం నరేంద్ర మోదీ 26 వ తేదీ సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడినుంచి కారులో 7 గంటలకు తిరుమల కు చేరుకొని రాత్రి బస చేస్తారు. 27 వ తేదీ ఉదయం 8 గంటలకు తిరుమలేశుని దర్శనం చేసుకుంటారు. ఆపై నేరుగా రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లి ప్రత్యేక విమానం లో తిరుగుప్రయాణం అవుతారు. ఆయన కు స్వాగతం పలకడానికి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి 26 వ తేదీ సాయంత్రం తిరుపతి కి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## పుట్టపర్తిలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

### ఘనస్వాగతం పలికిన అధికార యంత్రాంగం



శ్రీ సత్యసాయి బ్యూరో, నవంబర్ 22 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పుట్టపర్తి చేరుకున్నారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో బుధవారం మధ్యాహ్నం ఘన స్వాగతం లభించింది. ఒడిశాలోని జహర్సుగూడ విమానాశ్రయం నుంచి బయలుదేరిన రాష్ట్రపతి మధ్యాహ్నం లకు విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఉషాశ్రీ చరణ్ , జిల్లా పరిషత్ చైర్పర్సన్, బోయ గిరిజమ్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ ఐఏఎస్, అడిషనల్ డిజిపి లా అండ్ ఆర్డర్ విజయవాడ డా. శంఖబ్రరత బగ్చి, కర్నల్ యన్. రమేష్ గ్రూప్ కమాండర్ ఎన్. సి సి గ్రూప్ కర్నూల్, పుట్టపర్తి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ ఎస్పీ మాధవరెడ్డి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పుట్ట పర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీలు షేక్ మొహమ్మద్ ఇక్బాల్, ఎస్. మంగమ్మ ,భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే డా. ఎం. తిప్పేస్వామి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, ఆంధ్ర ప్రదేశ్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు రాష్ట్రపతికి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## జమ్మూకశ్మీర్లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు..


### నలుగురు జవాన్లు మృతి



జమ్మూ కశ్మీర్: రాజౌరి జిల్లా కలకోట్ అడవుల్లో ఎన్కౌంటర్ జరిగింది. అటవీ ప్రాంతంలోని ఉగ్రవాదులు దాక్కున్నారని ఇంటెలిజెన్స్ నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో ఆర్మీ ప్రత్యక బలగాలు, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలోనే బలగాలను చూసిన ఉగ్రవాదులు.. కాల్పులు జరిపారు. దీంతో బలగాలు సైతం కాల్పులకు దిగడంతో ఎన్కౌంటర్ ప్రారంభమైంది. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఆర్మీ అధికారులతో పాటు ఇద్దరు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఉగ్రవాదుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నది. అటవీ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లుగా భావిస్తున్నారు. పోలీసులు, సీఆర్పీఎఫ్, ఆర్మీ సిబ్బంది ఉగ్రవాదులను చుట్టుముట్టారు. ప్రస్తుతం సమాచారం మేరకు ఇద్దరు ఆర్మీ కెప్టెన్లు మృతి చెందారు. మరో వైపు ఓ మేజర్ ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డారు. ఆయనతో పాటు మరో ఆర్మీ జవాను కూడా గాయపడినట్లు సమాచారం. జమ్మూ ఐజీపీ ఆనంద్ జైన్ మాట్లాడుతూ నిర్దిష్ట సమాచారంతో రాజౌరిలోని కలకోట్ సబ్ డివిజన్ పరిధిలోని ధర్మసల్ పరిధిలోని సోల్కి గ్రామంలో బాజిమాల్ ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## మళ్లీ జనంలోకి చంద్రబాబు..

### పవన్తో కలిసి వరుస కార్యక్రమాలు..!



అమరావతి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు షెడ్యూల్ రూపొందిస్తున్నారు. సెప్టెంబర్ తొమ్మిదో తేదీన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పర్యటనలో ఉండగా చంద్రబాబును స్కిల్ కేసులో సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసారు. ఆ తర్వాత చంద్రబాబు జైలుకి వెళ్లడంతో టీడీపీ కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇటీవల చంద్రబాబుకు ఆరోగ్య కారణాలతో హైకోర్టు ఈనెల 28 వరకూ మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత ఈనెల 20వ తేదీన చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్తో జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు హైదరాబాద్లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ తర్వాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో కాటరాక్ట్ సర్జరీ కూడా చేయించుకున్నారు. అయితే, కోర్టు విధించిన షరతులకు లోబడి ఆయన రాజకీయంగా కూడా కొన్ని అంతర్గత సమావేశాలు నిర్వహించుకున్నారు. మిత్రపక్షం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కూడా చంద్రబాబు సమావేశమై భవిష్యత్ వ్యూహాలపై ఓ నిర్ణయానికి వచ్చారు. ఇదంతా ఒక ఎత్తయితే తాజాగా హైకోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ తో చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. నవంబర్ 29 వ తేదీ నుంచి చంద్రబాబు ర్యాలీలు, రాజకీయ పరమైన సమావేశాల్లో పాల్గొనవచ్చని హైకోర్టు సూచించింది. కోర్టు ఉత్తర్వులతో చంద్రబాబు రాక కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. చంద్రబాబు పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడు పాల్గొంటారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి ఎప్పుడు వస్తారు..? ప్రజల్లోకి ఎప్పటి నుంచి వస్తారనే విషయాలపై పార్టీ కేడర్ లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే టీడీపీ ముఖ్య నేతల సమాచారం ప్రకారం ఈనెల 29 నుంచి చంద్రబాబు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిసింది. (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS | SNEHA CLUB | SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts


| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## సుందరమ్మ కర్మక్రియలకు హాజరైన టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



పాకాల :ప్రజాపాలన ప్రతినిధి :పాకాల మండలం దామలచెరువు పంచాయతీ కాకర్లవారి పల్లి గ్రామానికి చెందిన సుందరమ్మ కర్మక్రియలకు హాజరైన చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి సుందరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పైడిపిల్లి అప్పారావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



ఎచ్చర్ల ప్రజాపాలన ప్రతినిధి :నియోజకవర్గ రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో ఇటీవల స్వర్గస్తులైన పైడిపిల్లి అప్పారావు కుటుంబ సభ్యులకు ఆర్థి సాయంగా 50 కేజీల రైస్ అందించి వారి కి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర సర్పంచుల సంగం ఆర్గనైజర్ సెక్రెటరీ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఛాంబర్ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మరియు కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ వార్డు మెంబర్ పెద్ది చిన్నారావు, అప్పారావు, సీతారాం, పైడిపిల్లి సంతు ,పైడిపిల్లి గౌరీ ,పైడిపిల్లి రమణ, పైడిపిల్లిశ్రీను కుటుంబ సభ్యులు పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు

## ధ్యానంతో మనసుకు ప్రశాంతత చేకూరుతుంది..




గొల్లప్రోలు, ప్రజాపాలన ప్రతినిధి : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల నందు బుధవారం విద్యార్థుల మనో వికాసాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొప్పవరం గ్రామంలో గల ప్రణవ ఆశ్రమం మాతాజీ శ్రీ సుమిత్రానంద సరస్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సమాజంలో ఏవిధంగా సత్ప్రవర్తనతో మెలగాలో సూచించారు. అంతేగాక ప్రతి విద్యార్థి ఏకాగ్రత సాధన కోసం ధ్యానం చేయాలని, ధ్యానం చేయడం వలన మానసిక ఒత్తిడిని జయించి, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, ప్రిన్సిపాల్ వై వి ఎన్ రాజశేఖర్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వై.వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వంగా కలిసిన గొర్లె కిరణ్ కుమార్



.విశాఖపట్నంప్రజాపాలన ప్రతినిధి : ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వంగా కలిసి ఈనెల 27వ తేదీన ఎచ్చెర్ల నియోజకవర్గం ఎచ్చెర్ల మండలం చిలకపాలెం లో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు ఆహ్వానించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ . వై.వి సుబ్బారెడ్డి ని కలిసిన వారిలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు ,ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు ఉన్నారు.

# మళ్లీ జనంలోకి చంద్రబాబు..

(మొదటి పేజీ తరువాయి)

త్వరలోనే మళ్లీ ప్రజల్లోకి వెళ్తారని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ కార్యక్రమాల్లో స్పీడ్ పెంచాలని చంద్రబాబు, లోకేష్ నిర్ణయం.. హైకోర్టు ఆదేశాలతో చంద్రబాబు రాజకీయపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడానికి రూట్ క్లియర్ అయింది. ర్యాలీలు, బహిరంగ సభల్లో కూడా చంద్రబాబు పాల్గొనే చాన్స్ ఉంది. దీంతో చంద్రబాబు రీ ఎంట్రీ కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలోనే జనసేన పార్టీతో పొత్తు కుదిరింది. పొత్తుల ప్రకటన తర్వాత రెండు పార్టీలను లోకేష్, అచ్చెన్నాయుడు, పవన్ కళ్యాణ్ వంటి వారు ముందుకు నడిపిస్తున్నారు. రెండు పార్టీలు కలిసి ఉమ్మడిగా ఆందోళనలు కూడా నిర్వహిస్తున్నాయి.. ఇక చంద్రబాబు కూడా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. ఈనెల 29 న చంద్రబాబు ప్రజల ముందుకు వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ఆరోగ్య కారణాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యక్రమాలు రూపకల్పన చేయాలనే ఆలోచనతో పార్టీ వర్గాలున్నాయి. గతంలో నిలిచిపోయిన బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. అయితే జనసేన కూడా టీడీపీతో కలవడంతో ఈ కార్యక్రమం పేరు మార్పు చేసి ప్రజల్లోకి వెళ్తారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. బాబు అరెస్ట్ అయిన నంద్యాల నుంచే ఈ కార్యక్రమం తిరిగి ప్రారంభించే ఆలోచనలో కూడా ఉన్నారని సమాచారం.

## నేను మాట ఇస్తున్నా.. ఇకపై తెలంగాణలోనూ తిరుగుతా..



వరంగల్: ప్రజాపాలన ప్రతినిధి :"తెలంగాణ నా గుండెచప్పుడు. ఇకపై తెలంగాణలో అడుగు పెడుతున్నాను. తెలంగాణ ధైర్యంతోనే ఆంధ్రాలో రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొంటున్నాను" అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు..బుధవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని బీజేపీ విజయ సంకల్ప సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రాలో రౌడీలు రాజ్యామేలుతున్నారని.. గుండాల పాలన నడుస్తోందని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లో తట్టుకుని నిలబడుతున్నానంటే వరంగల్ పోరాటస్ఫూర్తే కారణమన్నారు. బలిదానాల తెలంగాణలో ఇంత అవినీతి ఉంటుందని తాను ఊహించలేదన్నారు. కమీషన్ల రాజ్యం నడుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రా జన్మనిస్తే తెలంగాణ పునర్ జన్మనిచ్చిందని తెలిపారు. పదేళ్లలో తాను తెలంగాణపై మాట్లాడలేదని అన్నారు. ప్రధాని అంటే తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. దశాబ్దం తర్వాత మాట ఇస్తున్నానని... వచ్చే ఏడాది నుంచి ఆంధ్రాలో లాగే తెలంగాణలోనూ తిరుగుతాను అని జనసేనాని స్పష్టం చేశారు..బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో తాను ఒక్కడినన్నారు. తెలంగాణలో జనసేన ఉంటుందని.. తెలంగాణలో బీజేపీతో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన స్థాపించామని తెలిపారు. 2009లో స్థాపించిన పార్టీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడటానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే కారణమని చెప్పుకొచ్చారు. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో తాను ఒకడిని అని అన్నారు. బీజేపీ అభ్యర్థులు రావుపద్మ, ప్రదీప్ రావును గెలిపించాలని కోరారు. సమస్యలొస్తే తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపోయామని.. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలని అందుకే బీజేపీతో కలిసినట్లు తెలిపారు. జనసేన – బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.కాగా.. బీజేపీ విజయ సంకల్ప సభకు పవన్‌తో పాటు నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. జనసేనానిని చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు..

## నకిరేకల్ ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో నేనే గెలుస్తున్నా

**మన టీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పురం సంతోష్ కుమార్ ధీమా**



నకిరేకల్: ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ ప్రజల ఆశీర్వాదంతో నేనే ఎమ్మెల్యే గా గెలుస్తానని మన టీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పురం సంతోష్ కుమార్ ధీమాతో మంగళవారం రోజున విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు,మద్యం ప్రవాహంతో బీఅర్ఎస్,కాంగ్రెస్ రెండు పార్టీలు గెలుస్తాన్న ధీమాతో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు.ఎవరి ఎన్ని ప్రజలను ప్రలోబలకు గురి చేసిన ప్రజలు మాత్రం వాళ్ళు పంచే డబ్బు,మద్యం తీసుకొని కొత్త మార్పు,కొత్త నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,యువ నాయకుడిగా ప్రజలు నన్నే ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుకుంటున్నారని,నేను గెలిచిన వెంటనే నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండల,పట్టణ,గ్రామ స్థాయిలో కొత్త రుపు రేకలు మారుస్తానని, బీఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం వీరిద్దరూ పార్టీ కండువాలు ఇటు నుంచి అటు మర్చుకొని ఒకరి పై ఒకరు దూషణలు చేసుకోవటమే వీళ్లకు పని పాటగా మారిందని,ప్రజలను పట్టించుకోవటం మరిచి వ్యక్తి గత దూషణలు మాత్రమే ఈ ఎన్నికల్లో వారికి దుషించుకోవటనికి సరైన సమయం దొరికినట్లు వాదనలు ప్రతి వాదనలు చేస్తున్నారు.అందుకే ప్రజలు కొత్త రకం నాయకుణ్ణి,కొత్త దనం అభివృద్ధిని కోరుకుంటున్నారని,నేను ఎమ్మెల్యే గా గెలవబోతున్నట్లు ప్రతి మండల గ్రామ స్థాయిలో జోరుగా ప్రచారం సాగుతోంది.నా నియోజకవర్గ ప్రజలు అడ్వాన్స్ గా అందరికీ పేరు పేరునా పాదాభివందనం చేస్తున్నానని విలేకరులకు తెలిపారు.

## ప్రజల సంక్షేమమే అభివృద్ధి అని నిరూపించిన జగనన్నే మళ్లీ కావాలి

**విఆర్‌కె పురంలో "ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మంత్రి సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి.**



నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రజల సంక్షేమమే అభివృద్ధిని నిరూపించిన రాష్ట్రంలో ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారు అంటే అది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర మంత్రివర్యులు ఆర్కే రోజా సోదరులు వై. రాంప్రసాద్ రెడ్డి . వై ఏపీ నీడ్స్ జగన్. కార్యక్రమంలో భాగంగా నగరి మండలం విఆర్‌కె పురం గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ మా నమ్మకం నువ్వే జగనన్న పార్టీ జెండాని ఆవిష్కరించి సచివాలయం పరిధిలో చేసిన అభివృద్ధి సంక్షేమాలు డిస్ప్లే బోర్డుని బుధవారం ఆవిష్కరించారు. ఒక్క వికేఆర్ పురం సచివాలయం నికి మాత్రం సంక్షేమానికి అభివృద్ధికి కలిపి మొత్తం 25 కోట్ల 05 లక్షల 72 వేల రూపాయలను ఈ నాలుగున్నర సంవత్సరంలో అందజేశారు అని తెలియజేశారు. ఇంటింటికి పర్యటించి ప్రతి ఒక్క కుటుంబ సభ్యులను పలకరిస్తూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకొని వివరాలను సేకరించి తదుపరి మండల వైఎస్ఆర్సిపి నాయకులుతో కలిసి చర్చించి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులు సమస్యలపై ప్రజల్లో ఒకరై కూలంకుషంగా అందరితో చర్చించారు. ఇంత మంచి కార్యాలు చేస్తున్న జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రిగా, రోజా నీ ఎమ్మెల్యేగా మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు, సచివాలయ మండల కన్వీనర్, పార్టీ కన్వీనర్, గృహ సారుదులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బందిలు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులో భారీగా పేలుడు పదార్థాలు, తుపాకీ లభ్యం..

(మొదటి పేజీ తరువాయి)

ఒడిశా మత్తిలి పీఎస్ కిరిమితి తులసి అటవీ ప్రాంతంలో కూంబింగ్ కు వెళ్లాయి. ఒడిస్సా డిస్టిక్ వాలంటరీ ఫోర్స్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న బలగాలకు డంప్ కనిపించింది. ఆ డంపులో భారీ పేలుడు పదార్థాలు, ఆయుధాలు బయటపడ్డాయి. ఓ దేశవాళి తుపాకీ, 150 జిలెటిన్ స్టిక్స్, 13 స్టీల్ క్యారేజ్ మందు పాత్రలు, ఫ్యూజ్ వైరు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. మావోయిస్టు ఏవోబి స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన డంపుగా అనుమానిస్తున్నారు. భద్రతా బలగాలే లక్ష్యంగా చేసుకొని విధ్వంసానికి పాల్పడేందుకు మావోయిస్తులు పేలుడు పదార్థాలను సిద్ధం చేసుకున్నట్టు బలగాలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.. దీంతో కూంబింగ్ ను మరింత విస్తృతం చేశారు.

# అదే నిర్లక్ష్యం !

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి ఇవ్వాల్సిన పోర్టులు, కడప స్టీలు ప్లాంటు మంజూరుపై తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. విభజన సమయంలో రాష్ట్రానికి ఎక్కువ అప్పులు కేటాయించడం వల్ల ఆర్థికంగా నష్టపోయామని కేంద్రానికి తెలిపారు. అలాగే కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విమానాశ్రయాల స్థాయిని పెంచాలని కోరామని పేర్కొన్నారు. కేంద్ర ప్రాజెక్టులకు సంబంధించిన అంశాల్లో రాష్ట్రం నిధులు వెచ్చిస్తోందని, వాటిని ఇవ్వాలని, లేదా కేంద్రమే నిధులు చెల్లించాలని కోరామని పేర్కొన్నారు. విభజన జరిగి పదేళ్లు పూర్తవ్వాస్తున్న నేపథ్యంలో తెలంగాణాలో పెండింగ్‌లో ఉన్న ఐదువేల కోట్ల రూపాయల బిల్లులు ఇప్పించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. దీనికి హోంశాఖ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు అధికారులు చెప్పారు. అయితే, ఈ సమావేశానికి తెలంగాణ అధికారులు హాజరు కాలేదు. వారిని ఆహ్వానించారా లేదా అన్న విషయమై స్పష్టత లేదు. దీంతో తెలంగాణతో ముడిపడి ఉన్న అంశాలపై ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మరోసారి సమావేశం ఉంటుందని భావిస్తున్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పాలన

**మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు**




చీరాల, నవంబర్ 22, ప్రజాపాలన : వైసిపి ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పాలన సాధ్యమని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ వస్తే రాష్ట్ర అభివృద్ధి, చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ వస్తేనే, చీరాల నియోజకవర్గ అభివృద్ధి తథ్యమని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. చీరాల నియోజకవర్గశాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ ల ఆదేశాలమేరకు,మున్సి పల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అధ్యక్షతన, చీరాల మునిసిపల్ పరిధిలోని, క్లస్టర్–2లో హైయర్‌పేట సచివాలయ పరిధిలో నిర్వహించి న, ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, జేసీఎస్ పట్టణ ఇంచార్జీలు దాసరి రామకృష్ణ, కోలా శివ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, వాసిమల్ల వాసు, గోలి స్వాతి, మల్లెల లలిత రాజశేఖర్, చుక్కా నాగలక్ష్మీ, బత్తుల అనిల్, మించాల సాంబశివరావు, గోలి జగదీష్, షేక్ సుభాని, షేక్ మహిమూద్, యాతం మేరీబా బు, మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీనివాసరావు, శవనం సామ్యేల్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సచివాలయకన్వీనర్లు, మెప్మాసిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, వైసిపినాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థుల విజయపతాక



చీరాల, నవంబర్ 22, ప్రజాపాలన : జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో,సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు, విశేష ప్రతిభ కనబరిచి విజయపతాక ఎగరవేసి, కళాశాల పేరు ప్రతిష్టలను మార్మోగించారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థుల వాలీబాల్ జట్టు జాతీయ స్థాయి పోటీలలో విన్నర్స్ గా గెలుపొందినట్లు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి తెలిపారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజిలో సిల్వర్ జూబ్లి సెలబ్రేషన్స్ సందర్భంగా, నవంబర్ 18 నుండి 20 వరకు జరిగిన, జాతీయ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలలో,వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 40జట్లతో పోటీపడి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి,చీరాల జట్టు విజ్ఞాన్ యూనివర్సిటి జట్టు పై, ఫైనల్స్‌లో గెలిచి విన్నర్స్‌గా గెలుపొందినట్లు, కళాశాల ప్రధా న అధ్యాపకులు డాక్టర్.మొయిద వేణుగోపాలరావు తెలిపా రు. ఫైనల్స్ పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో 13 పాయింట్లు, రెండవ ఇన్నింగ్స్ లో 14 పాయింట్లు తేడాతో, జయప్రదంగా ఫైనల్స్ లో విన్నర్స్ గా నిలిచి, ట్రోఫీని సాధించినట్లు తెలిపారు. ఈ వాలీబాల్ జట్టులో బి.టెక్ చదువు తున్న విద్యార్థులు యస్.తాతాజి, ఆర్.విష్ణుబాబు, జి.సాయికృష్ణ, యం.మణికంఠ, కె.వెంకటశివారెడ్డి, యం.ఆర్.వి.మణికుమార్, కె. ఆంద్రూ స్, ఆర్.రమణ, జి.వి.ఆర్.తేజారెడ్డి, డి.హరికృష్ణారెడ్డి, కె. సాయికుమార్, కె. సన్ని లు ఈ పోటీలలో పాల్గొన్నట్లు, కళాశాల వ్యాయామ ఉపా ధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో అక్రిడిటేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బారావు, కళాశా ల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొని, వాలీబాల్ జట్టుకు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమ పాలన, ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం

**వైసీపీ మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి**



చీరాల, నవంబర్ 22, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమపాలన,ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని, వైసిపి ప్రభుత్వ హయాంలో నే, అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి అన్నారు. చీరాల మండలం రామకృష్ణా పురం–2 సచివాలయంపరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా, వైసిపి నేతలు ఇంటింటికీ తిరిగి, మళ్ళీ జగనన్నే ఎందు కు కావాలి అనే కార్యక్రమం గురించి వివరించారు. పార్టీ జెండాను, సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, ఎంపీటీసీ గోలి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ షేక్ ఆజాద్, బుర్ల మురళి కృష్ణ, పర్వతనేని శ్రీనివాసరావు, పృధ్వీ ధనుంజయ, గుంటూరు వెంకట సుబ్బారావు, తేళ్ల రాంబాబు, దుడ్డు మార్క్, దివి జయ రావు, గుర్రం బుజ్జి, అందే సుబ్బారాయుడు, ముచ్చు దేవేంద్ర,మంచికలపాటి శ్రీనివాసరావు, సిహెచ్.రమణయ్య, బడుగు చిన్న, బక్కా శివనాగులరెడ్డి, ఆసా ది బంగారు రెడ్డి, గుండపురజనీకాంత్, మాచర్ల సత్యనారాయణ, గుర్రంజాన్సన్, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి: ఎమ్మెల్యే బలరామ్



చీరాల, నవంబర్ 22, ప్రజాపాలన : అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజల రాకపోకలకు ఇబ్బందిలేకుండా,త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులతో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల మునిసిపల్ పరిధిలోని, మసీద్ సెంటర్లో జరుగుతున్న సీ.సీ రోడ్డు పనులను, ఎమ్మెల్యే బలరామ్ పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి తో పాటు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ వరికూటి.అమృతపాణి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కంపా అరుణ్, గుంటూరు ప్రభాకరరావు, కలవకూరి యానాదిరావు, గొట్టి పాటి ఎబినేజర్, తోకలఅనిల్, కోలా శివ, కోడూరిప్రసాద్ రెడ్డి, మల్లి రామకృష్ణ, దామర్ల శ్రీకృష్ణ, కట్టా గంగయ్య, మునిసిపల్ డి.ఇ. ఏసయ్య, ఏ.ఇ. కట్టా రవి, మునిసిపల్ సిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ వాహనాలపై మోడీ ఫోటో ఉండాలి


బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్22 :ఏపీలో ఏటా రేషన్ కోసం 6000 కోట్ల పైగానే కేంద్రం ఖర్చు పెడుతుంది.ప్రజలకు సంక్షేమ పథకాలు బిజెపి అందిస్తుంటే వైసీపీ ప్రభుత్వం తాను అందిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుంది.రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో డిసెంబర్ 2 వ తారీకు లోపున ఏర్పాటు చేయాలి.బాపట్ల జిల్లా డిఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన బిజెపి యువ మోర్చా రాష్ట్ర ట్రెజరర్ బి కృష్ణ చైతన్య బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు నాశన మణికుమార్ జిల్లా యువమోర్చా నాయకులు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆహార ధాన్యాలను అందించడానికి ప్రతి సంవత్సరం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేస్తుంది. ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ ఫోటోలను రేషన్



వాహనాలపై లేకపోవడం ప్రజలందరూ జీర్ణించుకోలేరని బిజెపి యువమోర్చా రాష్ట్ర ట్రెజరర్ బి కృష్ణ చైతన్య అన్నారు. ఈ సందర్భంగా నాశన మణికుమార్ మాట్లాడుతూబీ ఆంధ్రప్రదేశ్ లో ప్రజల వద్దకే రేషన్ సరఫరా చేస్తున్నా వాహనాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం వైసిపి ఒంటెద్దు పోగడలకు నిదర్శనంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలా 1.5 కోట్ల రేషన్ కార్డులలో 60 శాతం పైగా పి హెచ్ హెచ్, ఏ ఏ వై, ఎన్ ఎస్ ఎఫ్ ఏ, పథకం ద్వారా ఆహార ధాన్యాలు పూర్తిగా అందుకున్నాయి, మిగిలిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెర్చిస్తుంది. ఇందుకోసం ప్రతి నెల సుమారు 1. 5 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నాయి ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 17 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తున్నాయి. భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ అందిస్తున్న అన్ని వాహనాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భారతీయ జనతా యువమోర్చా తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా నే బుధవారం బాపట్ల జిల్లా డిఆర్ఓ పి. వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి వినద పత్రాన్ని అందజేశారు. డిసెంబర్ 2 న ప్రతి ఇంటికి రేషన్ సరఫరా చేసే వాహనాలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఉండాలని డిఆర్ఓ కి వినతిపత్రం అందజేశారు. రెండో తేదీన రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో లేకపోతే బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ నాయకత్వంలో ప్రతి రేషన్ వాహనంపై నరేంద్ర మోడీ ఫోటోలను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా నాయకులు ప్రధాన కార్యదర్శి టాగ్రా, శివ పోతురాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కుమార్ రాజా, ఆర్టిఐ సెల్ జిల్లా కన్వీనర్ నరేంద్ర గుప్తా, బాపట్ల పట్టణ యువమోర్చా అధ్యక్షులు నరేష్, పిట్టినవారిపాలెం యువమోర్చా మండల అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన రికార్డు నెలకొల్పిన అమెరికన్ ఆసుపత్రి వైద్యుల ఘనత: డాక్టర్ ఎడ్విన్ రాజ్, డాక్టర్ సోనియా

నూజివీడు,నవంబర్ 22, ప్రజాపాలన ప్రతినిధి: ఎంతో అరుదుగా నిర్వహించే శస్త్ర చికిత్సకు నూజివీడు పట్టణం వేదిక కావడం గొప్ప విశేషంగా అనుభవజ్ఞులైన వైద్యులు ప్రశంసిస్తున్నారు. నూజివీడు పట్టణ పరిధిలోని గిఫర్డ్ మెమోరియల్ (అమెరికన్) ఆసుపత్రి వైద్యులు ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ద్వారకాతిరుమల సమీపంలోని తాళ్లగూడెం కు చెందిన కొప్పుల లక్ష్మి, సురేంద్ర దంపతులు నూజివీడు అమెరికన్ ఆసుపత్రిలో వైద్యం అందరికీ అందుబాటులో అందిస్తారని తెలియజేయడంతో



వచ్చినట్లు చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్ 29వ తేదీన నెలలు నిండకుండానే కొప్పుల లక్ష్మి కి పురిటి నొప్పులు ప్రారంభం కావడంతో ఆసుపత్రికి రావడంతో వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, శాస్త్ర చికిత్స ద్వారా కాన్పు చేసి, తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సాధారణంగా ఆరోగ్యవంతులైన పిల్లలు రెండున్నర కిలోలకు పైగా బరువు ఉంటారని, కొప్పుల లక్ష్మికి జన్మించిన మగ శిశువు కేవలం ఎనిమిది వందల గ్రాములు మాత్రమే ఉండడం అరుదైన సంఘటనగా డాక్టర్ ఎడ్విన్ రాజ్ తెలిపారు. సుమారు రెండు నెలల కాలం 24గంటలు వైద్యుల పర్యవేక్షణలో బాబును సంరక్షిస్తూ అన్ని రకాల వైద్య సేవలను అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బాబు పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. విజయవాడ వంటి మహా నగరాలలోని కార్పొరేట్ ఆసుపత్రులలో చేసే ఆపరేషన్లను, ఇతర వైద్య సేవలను అమెరికన్ ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. కొప్పుల లక్ష్మికి గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సోనియా, వారి బృందం ఎంతో విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించి తల్లి బిడ్డను క్షేమంగా మంగళవారం డిశ్చార్జ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంతో అరుదుగా జరిగే ఈ సంఘటన పట్ల ఆసుపత్రి వర్గాలు ఉత్సవాన్ని నిర్వహించాయి. ఈ శుభ సందర్భంగా చాక్లెట్, కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. ప్రభుత్వ సహకారంతో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. నగదు చెల్లించే వైద్య సేవలకు, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందించడంలో ఏ విధమైన వ్యత్యాసం ఉండదని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా సమీపంలోని ప్రజలంతా అమెరికన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆరోగ్యశ్రీ వైద్య సేవలు పొందడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్య వంతులుగా, డబ్బు వృధా కాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.

## మహిళలకు మహాశక్తి పథకాలు: తోట సీతారామలక్ష్మి



భీమవరం, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాల లబ్దిదారుల నమోదు కార్యక్రమం బుధవారం భీమవరం పట్టణంలోని 37 వ వార్డు రజకులపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పగోజిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో ఆందోళనకు గురైన ప్రజలు బాబుకు బెయిల్ రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో మహిళలంతా తెదేపా, జనసేన అభ్యర్థులకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే ప్రతి కుటుంబానికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో పాటు మహాశక్తి పథకాలను అమలు చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి భూపతిరాజు సత్యనారాయణరాజు, యూనిట్ ఇంచార్జ్ డి.వి.సత్యనారాయణరాజు, వార్డ్ అధ్యక్షుడు చించినాడ ప్రసాద్, బూత్ ఇన్చార్జులు చించినాడ శ్రీనివాస్, వర్జిపర్తి గురుమూర్తి, కోరిపల్లి శ్రీనివాస్ చౌదరి, ములుగుర్తి శ్రీనివాస్, అనపర్తి కృష్ణప్రసాద్, గంటా మావుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వర్సెస్ వైసీపీ..

(మొదటి పేజీ తరువాయి)

పురందేశ్వరి విషయంలో రివర్స్ ఎటాక్ చేస్తూ కౌంటర్లతో ఎటాక్‌కు దిగారు వైసీపీ నేతలు.

**పురంధేశ్వరికి గట్టిగా కౌంటర్ ఇస్తున్న వైసీపీ నేతలు**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి తీరుపై వైఎస్సార్ సీపీ నేతలు



గట్టిగానే రియాక్ట్ అవుతున్నారు. పురంధేశ్వరి చంద్రబాబుకు బంధువు కావడంతో టీడీపీకి మద్దతుగా ఆమె పనిచేస్తున్నారని మండిపడుతున్నారు వైసీపీ నేతలు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం పనిచేయకుండా టీడీపీతో బీజేపీని కలిపే ప్రయత్నాల్లో ఉన్నారని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. మద్యం, ఇసుక విషయాల్లో పురంధేశ్వరి ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని వైసీపీ నేతల వాదన.ఇసుక రీచ్‌ల వద్దకు వెళ్లి బీజేపీ చీఫ్ చేసిన ఆరోపణలపై లెక్కలతో సహా ప్రభుత్వం తిప్పికొడుతుంది. గతంలో ఉచిత ఇసుక విధానం పేరు చెప్పి ప్రభుత్వ ఆదాయానికి వేల కోట్లు గండికొట్టారని వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసే ప్రతి అవినీతిలో పురంధేశ్వరికి వాటా అందుతుందని కొడాలి నాని ఆరోపించారు. చంద్రబాబుతో కలిసి తన తండ్రి ఎన్టీఆర్‌ను పురంధేశ్వరి మోసం చేశారని, అలాంటి కూతురు ఎవరికీ ఉండకూడదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు నాని. చంద్రబాబు బయటకు రాలేని పరిస్థితుల్లో పురంధేశ్వరి ద్వారా ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని నానితో పాటు పలువురు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇక, ఎంపీ విజయ సాయిరెడ్డి కూడా తన సోషల్ మీడియా పోస్టుల ద్వారా పురంధేశ్వరిపై వరుస దాడి చేస్తున్నారు. ఓవైపు పురంధేశ్వరి ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే, దానికి ఏమాత్రం తగ్గకుండా వైసీపీ నేతలు కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు. దీంతో ఏపీలో రాజకీయంప్రస్తుతం వైసీపీ వర్సెస్ పురంధేశ్వరి అన్నట్లుగా మారిపోయింది. అయితే బీజేపీ నుంచి పురంధేశ్వరి మాత్రమే ప్రభుత్వంపై ఎక్కువగా విమర్శలు చేస్తుండటం, మిగిలిన నాయకులు పెద్దగా పట్టించుకోకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.

# ప్రభుత్వ పథకాల ప్రయోజనం కల్పించడమే వికసిత్ భారత్

పార్వతీపురం(గుమ్మలక్ష్మీపురం) ప్రజాపాలన నవంబరు 22 : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం చెముడుగుడ ,పమిటి గ్రామాల్లో జరిగింది. మండలం లోని చెముడుగుడ లో జరిగిన కార్యక్రమంలోశ్రీ రాబర్ట్ పాల్ ,జిల్లా వ్యవసాయ అధికారి,శ్రీ బి.సత్యనారాయణ ,జిల్లా పంచాయతీ అధికారి, శ్రీఎస్ .సల్మాన్ రాజు ,ఎంపీడీఓ ,శ్రీమతి ఎన్ . చంద్రకళ ,సర్పంచ్ ,వ్యవసాయ ,బ్యాంకు ,వైద్య అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాలు మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు అందించాలనే ఉద్దేశం తో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వార పథకాల సమాచారం అందిస్తూ ప్రజలకు అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, ముఖ్యం గా ఉ



జ్వల యోజన ద్వారా వంట సిలిండర్ల సదుపాయం, పారిశుద్ధ్య సౌకర్యాలు, గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రయోజనాలను పేదలకు అందించటం జరుగుతుందని తెలిపారు . కార్యక్రమంలో బాగంగా వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వ్యాధులపట్ల అవగాహన ,రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై అవగాహన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం లబ్ధిదారుల పేర్లు నమోదు చేసారు. కార్యక్రమంలో గ్రామస్తుల చేత వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు.ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి పలువురు గ్రామస్తులు తమ అనుభవాలను తెలియజేసారు .ప్రభుత్వ పథకాలు ,సేవలు పై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి . సెక్రటేరియట్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు సుమారు వెయ్యిమందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు . ఆయుష్మాన్ భారత్-14బీ పిఎం ఉజ్వల యోజన-97 బీ జన్ ధన్ యోజన-13బీ జీవన్ జ్యోతి బీమా యోజన-06బీ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్-01, పిఎం కిసాన్ సమాన్ బీపిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్‌బీతదితర పథకాల అమలుకు చర్యలు ఈ సందర్భంగా చేపట్టడం జరిగింది.అదేవిధంగా పమిటి గ్రామం లో జరిగిన కార్యక్రమం లో శ్రీమతి టి . చంద్రావతి , సర్పంచ్, సచివాలయం మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, సుమారు తొమ్మిది వందలమంది గ్రామస్తులు పాల్గొన్నారు .


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్:www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

**ఇ-టెండరు నోటీసు**

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పని కొరకు 14-12-2023 తేదీన 15.30 గం.ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**క్ర.సం.: 01 టెండరు నోటీసు నం:** SCR-BZA-SNT-E11-ST23-24, తేది 20-11-2023, **పని పేరు:** BZA డివిజన్: Sr.DEN/North సెక్షన్: ADEN/SLO సబ్ సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద దిగువ వాటికి సంబంధించి టెలికాం సదుపాయాలు 1) CCT, SLO, APT & NDD స్టేషన్ల వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. 2) అనపర్తి, నిడదవోలు, సామర్లకోట మరియు కాకినాడ టౌన్ స్టేషన్ల వద్ద పురుషులు, స్త్రీలు మరియు దివ్యాంగుల కొరకు విడివిడిగా ప్రత్యేక ఆధునిక టాయిలెట్లు మరియు వెయిటింగ్ హాల్ ఏర్పాటు మరియు 3) CCT, SLO, APT & NDD స్టేషన్ల వద్ద ప్లాట్ ఫారం సర్ఫేస్ లకు అభివృద్ధి పనుల ఏర్పాటు. **విలువ:** రూ. 44,48,158.00, **బయానా:** రూ. 89000, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు

**క్ర.సం.: 02 టెండరు నోటీసు నం:** SCR-BZA-SNT-E12-ST23-24, తేది 20-11-2023, **పని పేరు:** BZA డివిజన్: Sr.DEN/North సెక్షన్: ADEN/SLO సబ్ సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద దిగువ వాటికి సంబంధించి టెలికాం సదుపాయాలు 1) AKP, YLM & TUNI స్టేషన్ల వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. 2) తుని, ఎలమంచిలి మరియు అనకాపల్లి స్టేషన్ల వద్ద పురుషులు, స్త్రీలు మరియు దివ్యాంగుల కొరకు విడివిడిగా ప్రత్యేక ఆధునిక టాయిలెట్లు మరియు వెయిటింగ్ హాల్ ఏర్పాటు మరియు 3) YLM వద్ద ప్లాట్ ఫారం విస్తరణ మరియు AKP, YLM & TUNI స్టేషన్ల వద్ద ప్లాట్ ఫారం సర్ఫేస్‌లకు అభివృద్ధి పనుల ఏర్పాటు. **విలువ:** రూ. 33,36,145.00, **బయానా:** రూ. 66700, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు

**క్ర.సం.: 03 టెండరు నోటీసు నం:** SCR-BZA-SNT-E13-ST23-24, తేది 20-11-2023, **పని పేరు:** BZA డివిజన్: DEN/East సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద దిగువ వాటికి సంబంధించి టెలికాం సదుపాయాలు 1) BVRT & RYP స్టేషన్ల వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. 2) RYP వద్ద ప్లాట్ ఫారం విస్తరణ, వెడల్పు చేయుట మరియు RYP & BVRT స్టేషన్ల వద్ద ప్లాట్ ఫారం సర్ఫేస్ లకు అభివృద్ధి పనుల ఏర్పాటు మరియు 3) BVRT & RYP స్టేషన్ల వద్ద పురుషులు, స్త్రీలు మరియు దివ్యాంగుల కొరకు విడివిడిగా ప్రత్యేక ఆధునిక టాయిలెట్లు మరియు వెయిటింగ్ హాల్ ఏర్పాటు. **విలువ:** రూ. 26,38,804.96, **బయానా:** రూ. 52800, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు

**క్ర.సం.: 04 టెండరు నోటీసు నం:** SCR-BZA-SNT-E14-ST23-24, తేది 20-11-2023, **పని పేరు:** BZA డివిజన్: DEN/Central సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద దిగువ వాటికి సంబంధించి టెలికాం సదుపాయాలు 1) ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి స్టేషన్ల వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. 2) ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి స్టేషన్ల వద్ద పురుషులు, స్త్రీలు మరియు దివ్యాంగుల కొరకు విడివిడిగా ప్రత్యేక ఆధునిక టాయిలెట్లు మరియు వెయిటింగ్ హాల్ ఏర్పాటు మరియు 3) EE, CLX, BPP & TEL స్టేషన్ల వద్ద ప్లాట్ ఫారం సర్ఫేస్ లకు అభివృద్ధి పనుల ఏర్పాటు. **విలువ:** రూ. 39,61,125.00, **బయానా:** రూ. 79200, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు

**క్ర.సం.: 05 టెండరు నోటీసు నం:** SCR-BZA-SNT-E15-ST23-24, తేది 20-11-2023, **పని పేరు:** BZA డివిజన్: Sr.DEN/South సెక్షన్: SKM స్టేషన్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద దిగువ వాటికి సంబంధించి టెలికాం సదుపాయాలు 1) SKM స్టేషన్ వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. 2) SKM స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం సర్ఫేస్‌లకు అభివృద్ధి పనుల ఏర్పాటు మరియు 3) సింగరాయకొండ స్టేషన్ వద్ద పురుషులు, స్త్రీలు మరియు దివ్యాంగుల కొరకు విడివిడిగా ప్రత్యేక ఆధునిక టాయిలెట్లు మరియు వెయిటింగ్ హాల్ ఏర్పాటు. **విలువ:** రూ. 40,23,933.46, **బయానా:** రూ. 80500, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు

**క్ర.సం.: 06 టెండరు నోటీసు నం:** SCR-BZA-SNT-E16-ST23-24, తేది 20-11-2023, **పని పేరు:** BZA డివిజన్: Sr.DEN/South సెక్షన్: OGL స్టేషన్: అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద దిగువ వాటికి సంబంధించి టెలికాం సదుపాయాలు 1) OGL స్టేషన్ వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. 2) OGL స్టేషన్ వద్ద ప్లాట్ ఫారం సర్ఫేస్ లకు అభివృద్ధి పనుల ఏర్పాటు మరియు 3) ఒంగోలు స్టేషన్ వద్ద పురుషులు, స్త్రీలు మరియు దివ్యాంగుల కొరకు విడివిడిగా ప్రత్యేక ఆధునిక టాయిలెట్లు మరియు వెయిటింగ్ హాల్ ఏర్పాటు. **విలువ:** రూ. 40,46,097.08, **బయానా:** రూ. 80900, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు

వివరణ: ముగింపు తేది మరియు సమయం: 14-12-2023న 15.30గం.వరకు.
కాబోరు టెండరుదారులు ఏదైన టెండరుకు ఏవైనా మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించాలని కోరడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ

**ఇ-టెండరు నోటీసు నెం. 420/DRM/W/GNT తేది: 20.11.2023**

క్రింద తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు తేది: 12.12.2023న 15.30గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**క్ర.సం. 01 టెండర్ ఐడి:** 2626 Sr DEN/DEN: West **పని వివరణ:** SW-I: GNT-NDL సెక్షన్‌లో 37.287 కి.మీ.ల పొడవున CTR(P). SW-II: GNT-NDL సెక్షన్‌లో 0.600 కి.మీ.ల పొడవున TRR(P). SW-III: GNT-NDL సెక్షన్‌లో 4.204 కి.మీ.ల పొడవున CTR(P). SW-IV: GNT-NDL: 0.56 కి.మీ.లు- కర్వ్‌లపై CTR(P). SW-V: 1.187 కి.మీ.లు- కర్వ్‌లపై CTR(P). SW-VI: TTR- ADEN/NDL సెక్షన్‌లో 12 నెం.ల దళసరి వెబ్ స్విచ్ మాత్రమే. SW-VII: ADEN/NDL సెక్షన్‌లో BCM ద్వారా P&Cల యొక్క డీప్ స్క్రీనింగ్. **అంచనా విలువ (రూ.):** 40503713/-, **బిడ్ సెక్యూరిటీ (రూ.):** 352500/-.

**క్ర.సం. 02 టెండర్ ఐడి:** 2627 Sr DEN/DEN: West **పని వివరణ:** SW-I: GNT-NDL సెక్షన్‌లో 1.348 కి.మీ.ల పొడవున CTR(P). SW-II: GNT-NDL సెక్షన్‌లో 0.225 కి.మీ.ల పొడవున TRR(P). SW-III: GNT-NDL సెక్షన్‌లో 1.429 CTR(P). SW-IV: PGDP-NDKD సెక్షన్‌లో కి.మీ.లు 1.797 CTR(P). SW-V: ఐసోలేటెడ్ లొకేషన్ల వద్ద వీల్ బర్న్‌ట్ రైల్స్ యొక్క TRR(P) రైల్స్- 1.50 కి.మీ.లు. SW-VI: PRCA-PPM డౌన్‌లైన్ కి.మీ. 11/40-12/18 b/w వద్ద నెం. 5 డౌన్ యొక్క సుందరీకరణ, PSR 90 KMPH రద్దు కొరకు 3 డిగ్రీల నుండి 1.8 డిగ్రీల వరకు. SW-VII: TTR- ADEN/West/GNT సెక్షన్‌లో దళసరి వెబ్ స్విచ్ మాత్రమే 12 నెం.లు. SW-VIII : DEN/West/GNT సెక్షన్‌లో BCM ద్వారా TBR 20 కి.మీ.లు. SW-IX: ADEN/West/G NT సెక్షన్‌లో BCM ద్వారా P&C ల డీప్ స్క్రీనింగ్. **అంచనా విలువ (రూ.):** 18393597/-, **బిడ్ సెక్యూరిటీ (రూ.):** 242000/-.

1. ఆన్‌లైన్ ద్వారా ఇ-బిడ్ల దాఖలు కొరకు ఆఖరు తేది: 12.12.2023న 15.30గం॥ల వరకు. వివరణాత్మక సమాచారం కొరకు వెబ్‌సైట్: www.ireps.gov.inకు లాగిన్‌కండి.
2. ఏదైనా తదుపరి సమాచారం/ సవరణలను ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు

**ఇ-టెండరు నోటీసు నెం. GNT/SG/36/290, తేది: 20.11.2023**

క్రింద తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు తేది: 12.12.2023న 12.00గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**ఐడి:** 290 **పని పేరు:** సిగ్నలింగ్ & టెలికాం పనులకు సంబంధించి ఇతరత్ర (1) గుంటూరు డివిజన్‌లో ADEN/NDL సెక్షన్‌లో (SDV-2, GID-2, DMT-1, CMZ-2, NDL-5) లతో TTR పనికి సంబంధించి S&T పనులు (TWS-12 సెట్స్). (2) గుంటూరు డివిజన్‌లో ADEN/West/ GNT సెక్షన్‌లో (NLPD-5, PRCA-4, NBR-3) లతో TTR పనికి సంబంధించి S&T పనులు (TWS-12 సెట్స్). (3) గుంటూరు డివిజన్‌లో GNT-NDKD సెక్షన్‌లో (PKPU-2, BMKD-2, PGRL-4, TMLU-4) లతో TTR పనికి సంబంధించి S&T పనులు (TWS-12 సెట్స్). (4) గుంటూరు డివిజన్‌లో ADEN/NLDA సెక్షన్‌లో (MRGA-4, KDGL-1, VNUP-1) లతో TTR పనికి సంబంధించి S&T పనులు (TWS-6 సెట్స్). (5) గుంటూరు డివిజన్‌లో GNT-TEL సెక్షన్‌లో (SJL-2, VJA-3, MIX-1) లతో TTR పనికి సంబంధించి S&T పనులు (TWS-6 సెట్స్). (6) గుంటూరు డివిజన్‌లోని యార్డ్ లైన్లలో (SJL Up loop line & VJA Up loop line) కి.మీ. 1.71- TRR(S) కు సంబంధించి S&T పనులు. (7) గుంటూరు డివిజన్‌లోని ఐసోలేటెడ్ లొకేషన్లలోని వీల్ బర్న్‌ట్ వద్ద 1.50 కి.మీ. రైల్స్- TRR(P) కు సంబంధించి S&T పనులు. (8) గుంటూరు డివిజన్‌లోని (GNT-KCC:17; GNT-NDKD:13; GNTTEL : 6 ; PGDP - NDKD : 19 ; GNT - NDL: 45) 100 నెం.లతో BCM ద్వారా P&C డీప్ స్క్రీనింగ్‌కు సంబంధించి S&T పనులు. (9) గుంటూరు డివిజన్‌లోని 50 కి.మీ.లు BCM ద్వారా TBR కు సంబంధించి S&T పనులు. (10) గుంటూరు స్టేషన్‌లోని డాగ్ కెన్నెల్ నిర్మాణముకు సంబంధించి టెలికాం ఏర్పాట్లు. **అంచనా ధర (రూ.):** 93,93,733.58/-, **ఇ.ఎం.డి/ బిడ్ సెక్యూరిటీ (రూ.):** 1,87,900/, **టెండరు పత్రము ధర (రూ.):** 0/-

1. ఆన్‌లైన్ ద్వారా ఇ-బిడ్ల దాఖలు కొరకు ఆఖరు తేది: 12.12.2023న 12.00గం॥ల వరకు. వివరణాత్మక సమాచారం కొరకు వెబ్‌సైట్: www.ireps.gov.inకు లాగిన్‌కండి.
2. ఏదైనా తదుపరి సమాచారం/ సవరణలను ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, గుంటూరు

A1752

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


గురువారం 23, నవంబరు 2023

# ఆటే గెలవాలి!

వన్ డే క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా గెలిచింది. ఏ ఆటలో అయినా ఒకరు గెలుస్తారుబీ ఒకరు ఓడిపోతారు. ఇండియా గెలిచి ఉన్నట్లయితే దాని ప్రతిధ్వని దేశమంతటా వినిపించేది. సంబరాలతోనే తెల్లవారేది. రంగులు చల్లుకునేవారు. మిఠాయిలు పంచుకునేవారు. డప్పులు మోగేవి. డాన్స్‌లు చేసేవారు. బాణాసంచా కాల్చేవారు. కానీ, మరింత బాగా ఆడినవారు గెలవడం సహజం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మ్యాచ్ చూసిన ప్రేక్షకుల ముఖాలలో ఇండియా మూడ్ కనబడింది.మొతేరా స్టేడియంను ఇంకాస్త పెద్దదిగా ఆధునీకరించి దాని పేరును నరేంద్ర మోదీ స్టేడియంగా మార్చడంతో ఈ కథ మొదలయింది. దానికి ముందు ఇండియాలో క్రికెట్ స్టేడియాలకు కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ తలమానికం. మరో స్టేడియంను దాని కన్నా బాగా తీర్చిదిద్దడం తప్పు కాదు. దానికి జీవించి ఉన్న వ్యక్తి పేరు అందునా ఓ రాజకీయ నాయకుడి పేరు పెట్టడం తప్పు. ఆయన దేశాన్ని పాలిస్తున్న ప్రధానమంత్రి కావచ్చు గాక. ఆ మాటకొస్తే అది మరో అనర్హత. ఇండియాలో క్రికెట్ మతంతో సమానం. జనాన్ని మతం ఎలా ఊపగలదో భారతీయులను క్రికెట్ అలా ఊపగలదు. చిన్నపిల్లలకు కూడా తెలిసిన ఈ విషయం దేశాన్ని పాలిస్తున్న పెద్దలకు తెలియకుండా ఎలా ఉంటుంది! పైగా మతంతో వారికి అవినాభావ సంబంధమాయే! అందుకే నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో నరేంద్ర మోదీ స్టేడియం అవతరించింది. దానికి ముందు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కార్యదర్శి పదవికి హోంమంత్రి అమిత్ షా కుమారుడు జై షా ఎన్నికయ్యారు. ఇండియాలో క్రీడా సంఘాలపై రాజకీయ నాయకులు పెత్తనం చేయడం కొత్త విషయం కాదు. జై షా స్వయంగా రాజకీయ నాయకుడు కాదు కానీ, ప్రస్తుతం దేశంలో ప్రధాని తర్వాత అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకుడి కుమారుడు. చిన్నప్పుడు సాటి పిల్లలతో కలిసి వీధిలో క్రికెట్ ఆడారేమో తెలియదు కానీ జై షాకు క్రికెట్‌తో ఏ రకమైన సంబంధం లేదు. కానీ రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవేముంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన క్రీడా సంఘాన్ని సునాయాసంగా చేజిక్కించుకున్నారు.ఈ జై షా నాయకత్వంలో ఇండియా ప్రపంచ కప్ క్రికెట్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఫైనల్స్‌కు నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఎంపిక చేశారు. ఫైనల్స్‌కు మోదీ వస్తున్నారని ప్రకటించారు. అనుకున్నట్లే ఆయన వచ్చారు. ఆట జరుగుతున్నపుడు స్టేడియంలో భారత్ అని రాసి ఉన్న పెద్ద పెద్ద పతాకాలను ఊపుతూనే ఉన్నారు. మ్యాచ్ లైవ్ ఇస్తున్న ఛానల్ దానిని పదే పదే చూపించింది. ఈ మధ్యనే మోదీ ప్రభుత్వం ఇండియా స్థానంలో భారత్ పేరును వాడడం మొదలుపెట్టిన సంగతి గుర్తుంటే దీనిని తేలికగా అర్థం చేసుకోవచ్చు.ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రపంచ కప్ ముందు ఇండియా క్రికెటర్ల ప్రాక్టీస్ జెర్సీల రంగు మారడం ఒక ఎత్తు. భారత క్రికెటర్లకు 'మెన్ ఇన్ బ్లూ'గా గుర్తింపు ఉంది. మ్యాచ్‌లోనే కాకుండా మ్యాచ్‌కు ముందు ప్రాక్టీసులో కూడా వారు 'మెన్ ఇన్ బ్లూ'నే. అలాంటి వారు సడన్‌గా కాషాయం రంగుకు అతి దగ్గరగా ఉన్న ఆరెంజ్ కలర్ జెర్సీలు ధరించడం మొదలుపెట్టారు. ఇదంతా దేనిని సూచిస్తున్నది? ఇందులో పెద్ద నిగూఢమైనది ఏమీ లేదు. విషయం తెలిసిపోతూనే ఉంది. ప్రధాన స్రవంతి మీడియా మౌనంగా ఉన్నా సోషల్ మీడియా ఊరుకోదుగా! సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుల సారాశం ఏమంటే ప్రధాని మోదీ ఇండియన్ క్రికెట్‌ను కాషాయమయం చేస్తున్నారు. భారత క్రికెట్‌ను కబ్జా పెడుతున్నారు. క్రికెట్ ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నారు.ఈ నేపథ్యంలో నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్స్‌లో ఇండియా ఓడింది. ఈ ఓటమి మోదీని తీవ్రమైన ఆశాభంగానికి గురి చేసింది. ఎంత తీవ్రమైన ఆశాభంగమంటే ఆఖరికి ఆయన కూడా దానిని దాచుకోలేకపోయారు. ఇండియా గెలిచి ఉన్నట్లయితే ఆ స్టేడియానికి తన పేరును అరువిచ్చిన నరేంద్రమోదీ ఆ విజయాన్ని ఏ ప్రయోజనాల సాధనకు ఉపయోగించి ఉండేవారు? 2014లో మొదటిసారి ప్రధాని పదవి అధిష్ఠించిన దగ్గర నుంచీ ఆయన చర్యలను గమనిస్తున్నవారు ఈ ప్రశ్నకు ఇట్టే సమాధానం చెప్పగలరు. అధికారాన్ని పటిష్టం చేసుకోవడం కోసం, అధికారంలో కొనసాగడం కోసం కుహనా జాతీయవాదాన్ని ఆశ్రయిస్తూ దానిని వ్యతిరేకించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్న పార్టీకి దిశానిర్దేశం చేస్తున్న నాయకుడు మోదీ. అలాంటి వ్యక్తి తన ఏలుబడిలో ఇండియా క్రికెట్ జట్టు ఓ గొప్ప విజయం సాధిస్తే దాని నుంచి రాజకీయ ప్రయోజనాలు రాబట్టేందుకు ప్రయత్నించకుండా ఉంటారా? నిజానికి పైన చెప్పినవన్నీ ఆ ప్రయత్నాలు కావూ? కనీసం ఆ ప్రయత్నాలకు ప్రాతిపదిక కావూ?ఇప్పుడు ఒక ప్రశ్న మన ముందుకు వస్తున్నది. అహ్మదాబాద్‌లో ఎదురయిన పరాజయాన్ని మనం ఎలా చూడాలి? ఇండియా ఓడినందుకు చింతించాలా? లేక మోదీ ప్రయత్నాలకు గండి పడినందుకు సంతోషించాలా? మొదట ఈ రెండూ ఒకటి కాదని గుర్తించగలగాలి. అలా గుర్తించగలిగిన మన విచక్షణను మొద్దు బార్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలే పైన చెప్పుకున్నవన్నీ. క్రికెట్‌లో రాజకీయాలు చొప్పించేందుకు ఇంత బాహాటంగా ప్రయత్నాలు జరిగితే దేశంలో దానికి ప్రతిఘటన నామమాత్రంగా కూడా కనబడలేదు. ప్రజా జీవితంలో మతం, బూటకపు జాతీయవాదం చొరబాటును సాధారణీకరించే ప్రయత్నాలు విజయవంతం అవుతున్న ప్రమాదానికి ఇది సూచన. మనం ఇండియా ఓడినందుకు చింతించవచ్చు. కానీ ఎదుటి జట్టు గెలిచినందుకు ఖేదించకూడదు. మాతృదేశాన్ని ప్రేమించడం మానవ ప్రవృత్తిలో భాగం. ఏ ఆటలోనయినా గానీ దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టు గెలవాలని కోరుకోవడం దాని కొనసాగింపే. ఆ లక్షణాన్ని వికృత స్థాయికి తీసుకువెళ్లదలచిన వారు గెలుపు శాశ్వతం అనే అబద్ధాన్ని మనతో నమ్మింపజేయడానికి ప్రయత్నిస్తారు. వారి ప్రయత్నాలు ఫలిస్తే గెలిచిన జట్టును అభినందించడం నేరంగా మారే సమాజం తయారవుతుంది. అలాంటి లక్షణాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే వారి ఆటలు సాగకుండా చేయాలంటే మనం ఆటను ఆటగా చూడాలి. ఆటలో ఎవరో ఒకరే గెలుస్తారు. గెలిచిన జట్టును బాగా ఆడినందుకు అభినందించాలి. ఆ జట్టు ఆస్ట్రేలియా కాకుండా పాకిస్థాన్ అయినా గానీ. అప్పుడే ఆట గెలిచినట్లు. మనం గెలిచి ఆట ఓడితే ఇక అదేం ఆట? పోటీల్లో ఏ జట్టు ఓడింది, ఏ జట్టు గెలిచింది అన్న దానితో నిమిత్తం లేకుండా ఎప్పటికీ గెలిచేది ఆటే కావాలి!

# బాధితుల ముసుగులో వలసవాదుల పెత్తనం


పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం మద్దతు గనుక లేకపోతే ఇజ్రాయిల్‌లో వలస సామ్రాజ్యవాదం ఉండేదే కాదు. యూదులను శతాబ్దాలపాటు హింసకు, వేధింపులకు గురిచేసిన సామ్రాజ్యవాదులు తాము అంతకాలమూ కొనసాగించిన పాపాన్ని కడిగేసుకోడానికి ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగిస్తున్నారు. ఆ క్రమంలో పాలస్తీనా ప్రజలను బలి చేస్తున్నారు. ఇజ్రాయిల్ లోని మితవాద శక్తులు చెలాయిస్తున్న వలసవాద సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సమర్థించుకోడానికి గతంలో యూదుల మీద సాగిన హింస ఒక సాకుగా ఉపయోగపడుతోంది. ఆ ముసుగులో వాళ్ళు తమ విస్తరణను, వివక్ష పూరిత విధానాలను, జాతుల నిర్మూలనను కొనసాగిస్తున్నారు. పైగా ఇజ్రాయిల్ దుర్మార్గాలను ప్రశ్నించేవారిని "యూదు వ్యతిరేకులు"గా ముద్ర వేస్తున్నారు. ఆ నాటి నాజీలు ప్రదర్శించిన యూదు వ్యతిరేకతతో సరిపోల్చుతున్నారు. ఈ "వలసవాద సామ్రాజ్యవాదం" వర్తమాన సామ్రాజ్యవాద దశలో అత్యంత క్రూరమైన, దూకుడు కలిగిన భాగంగా ఉంది. పైగా తన దుర్మార్గాన్ని అది గత కాలంలో తమపై సాగిన హింస, వేధింపుల సాకుతో సమర్థించుకుంటోంది. అందుచేత ఈ తరహా వలసవాద సామ్రాజ్యవాదాన్ని నిలవరించాలి. కేవలం పాలస్తీనా ప్రజల కోసవే గాక యావత్ ప్రపంచ ప్రయోజనాల రక్షణ రీత్యా ఇది అత్యవసరం. కేవలం ప్రపంచ ప్రజానీకపు ఒత్తిడితోనే ఇది సాధ్యపడుతుంది.వలస విధానం 18, 19 శతాబ్దాల్లో రెండు వేర్వేరు పద్ధతుల్లో తలెత్తింది. వీటిలో మొదటిది స్థాపిత కేంద్రీకృత పాలనా వ్యవస్థల ద్వారా సంపదలో మిగులును పిండుకోవడం. వలస పాలకులు తాము బలప్రయోగాల ద్వారా ఆక్రమించుకున్న దేశాల్లో ...అక్కడ ఉన్న పాత పాలకుల స్థానంలో కొత్తగా తమ వలస పాలనను నెలకొల్పడం ఈ పద్ధతిలో కనిపిస్తుంది. ఈ పద్ధతికి భారతదేశం సరైన ఉదాహరణగా నిలుస్తుంది. స్థానికంగా ఉన్న చేతివృత్తులను దెబ్బ తీసి యూరోపియన్ ఉత్పత్తులకు మార్కెట్‌ను కల్పించడంతోబాటు తమ దేశాలకు కావలసిన సరుకులను ఇక్కడినుంచి కొల్లగొట్టి తరలించుకుపోవడం ఈ పద్ధతి సారాంశం. మనవంటి దేశాలలో అప్పటికే గణనీయంగా జనాభా నివసిస్తోంది గనుకను, ఇవి ఉష్ణ మండల ప్రాంతాలు అవడం చేతను శీతల ప్రదేశాల్లో జీవించే యూరోపియన్ ప్రజలు ఇక్కడికి చాలా తక్కువ సంఖ్యలోనే వలసలు వచ్చారు. ఇక రెండో పద్ధతి–ఇతర భూభాగాలను ఆక్రమించుకుని, అక్కడి స్థానిక ప్రజానీకాన్ని వెళ్ళగొట్టి సంపన్న యూరోపియన్ దేశాల నుండి జనాలు వలసలు వచ్చి ఆక్రమించుకోవడం. ఈ పద్ధతికి సరిగ్గా అతికే ఉదాహరణ అమెరికా దేశం. సంపన్న దేశాల నుండి వలసలు వచ్చి స్థానికులను తరిమివేసి వారి సంపదను స్వాధీనం చేసుకోవడం ఈ పద్ధతిలోని ప్రధాన అంశం. మొదటి పద్ధతిని "కొల్లగొట్టే సామ్రాజ్యవాదం" అని, రెండో పద్ధతిని ''వలస వచ్చిన సామ్రాజ్యవాదం'' అని నేనంటాను.మొదటి పద్ధతిలో తాము స్వాధీనం చేసుకున్న భూభాగం నుండి సంపదను కొల్లగొడితే, రెండో పద్ధతిలో ఏకంగా ఆ భూమినే తమ స్వంతం చేసుకున్నారు. మొదటి పద్ధతిలో భూమి మీద శ్రమ చేయడానికి స్థానిక ప్రజానీకం అవసరమౌతారు. ఆ భూమి మీద వచ్చిన సంపదలో గరిష్ట భాగాన్ని గనుక సామ్రాజ్యవాదులు కొల్లగొడితే అప్పుడు స్థానిక ప్రజలు తిండి లేక మాడిపోతారు. బ్రిటిష్ పాలనలో భారతదేశంలో ఇదే జరిగింది. వరసగా కరువులతో ప్రజలు నానా అగచాట్లూ పడ్డారు. ఐతే, తాము కొల్లగొట్టడానికి కావలసిన సంపదను ఉత్పత్తి చేసేందుకు కొంతమందైనా స్థానిక ప్రజలు బతికివుండాలి గనుక బ్రిటిష్ ప్రభుత్వం ఆ కరువు సమయాల్లో కొన్నైనా సహాయ చర్యలు చేపట్టింది. అదే రెండో పద్ధతిలోనైతే ఆ విధంగా స్థానిక ప్రజలను బతికించి వుంచవలసిన అవసరం లేదు. వలసవచ్చిన వారి సంఖ్య తగినంతగా ఉంటే పని చేసేందుకు మనుషులకోసం వెతుక్కోనవసరమే లేదు. అందుచేత వలసవచ్చిన సామ్రాజ్యవాదులు స్థానిక జాతులను పూర్తిగా నిర్మూలించడానికే పూనుకున్నారు. ఇలా వలసవచ్చి కొత్త ప్రాంతాల్లో స్థిరపడిన సామ్రాజ్యవాదులు తమ ఆధీనంలోకి అదనపు భూభాగాలను తెచ్చుకునేందుకు విస్తరణకు పూనుకున్నారు. ఇక ఆక్రమించుకోడానికి భూభాగం మిగలనప్పుడో లేదా పొరుగున మరొక బలమైన రాజ్యం ఉన్నప్పుడో మాత్రమే వాళ్ళ విస్తరణ ఆగింది.ఇదంతా గతంలో ఎప్పుడో జరిగిపోయినది కదా అని ఎవరైనా మామూలుగా అనుకుంటారు. ఇంకా వలసపాలన అనేది ఎక్కడుంది అని కూడా అనుకోవచ్చు. కాని పెట్టుబడిదారీ దశలో సామ్రాజ్యవాదం వాస్తవంగా ఉనికిలో ఉంది. అందుచేత మనం ఆ విధమైన పొరపాటు అభిప్రాయానికి రాకూడదు. వర్తమాన కాలంలో వలస సామ్రాజ్యవాదానికి గట్టి ఉదాహరణ ఇజ్రాయిల్. శతాబ్దాలపాటు యూదులు మైనారిటీలుగా వేధింపులకు, హింసకు గురయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వారిమీద సాగిన హింస పరాకాష్టకు చేరింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి కాందిశీకులుగా యూదులు పాలస్తీనాకు వలసవచ్చి ఇజ్రాయిల్ పేరుతో యూదురాజ్యాన్ని 1948లో ఏర్పాటు చేసుకున్నారు. ఐతే అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రత్యేక శ్రద్ధతో అందించిన తోడ్పాటును ఉపయోగించుకుని ఇజ్రాయిల్‌లో అధికారం చెలాయించిన మితవాద ప్రభుత్వాలు వేధింపులకు గురైన కాందిశీకులకు ఆశ్రయంగా మొదలైన ఇజ్రాయిల్ ను ఆధునిక వలస సామ్రాజ్యవాదానికి నమూనాగా మార్చివేశారు. వలసవచ్చిన సామ్రాజ్యవాదుల తరహాలోనే ఇజ్రాయిల్‌లో సాయుధులైన బృందాలు తమ ఆక్రమణలోకి అదనపు భూభాగాలను తెచ్చుకునేందుకు పూనుకున్నాయి. వెస్ట్‌బ్యాంక్, గాజా వంటి కొత్త ప్రాంతాలను ఆక్రమించుకోడానికి పూనుకోడమే గాక అక్కడ ఉన్న జాతులను నిర్మూలించడానికి తయారౌతున్నాయి. వలసవాదుల పాలన ప్రత్యేక లక్షణం జాతి వివక్షత. తమ ఆక్రమణలో ఉన్న ప్రతీ నగరంలోనూ రెండు భాగాలు ఉంటాయి. ఒక భాగంలో అధికారం చెలాయించేవారు, వారితోబాటు వలసవచ్చిన కొద్దిమంది ప్రజలు నివసిస్తారు. రెండో భాగంలో సామాన్య, స్థానిక ప్రజలు ఉంటారు. ఇప్పుడు ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉన్న భూభాగాల్లోనూ అదే పరిస్థితి ఉంది. జాతి వివక్షత అక్కడ తాండవమాడుతోంది.పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం మద్దతు గనుక లేకపోతే ఇజ్రాయిల్‌లో వలస సామ్రాజ్యవాదం ఉండేదే కాదు. యూదులను శతాబ్దాలపాటు హింసకు, వేధింపులకు గురిచేసిన సామ్రాజ్యవాదులు తాము అంతకాలమూ కొనసాగించిన పాపాన్ని కడిగేసుకోడానికి ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగిస్తున్నారు. ఆ క్రమంలో పాలస్తీనా ప్రజలను బలి చేస్తున్నారు. ఇజ్రాయిల్ లోని మితవాద శక్తులు చెలాయిస్తున్న వలసవాద సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సమర్థించుకోడానికి గతంలో యూదుల మీద సాగిన హింస ఒక సాకుగా ఉపయోగపడుతోంది. ఆ ముసుగులో వాళ్ళ తమ విస్తరణను, వివక్ష పూరిత విధానాలను, జాతుల నిర్మూలనను కొనసాగిస్తున్నారు. పైగా ఇజ్రాయిల్ దుర్మార్గాలను ప్రశ్నించేవారిని "యూదు వ్యతిరేకులు"గా ముద్ర వేస్తున్నారు. ఆ నాటి నాజీలు ప్రదర్శించిన యూదు వ్యతిరేకతతో సరిపోల్చుతున్నారు. గతంలో యూదులపై సాగిన హింస, వేధింపులు సామ్రాజ్యవాదులకు, మితవాద శక్తులకు ఇప్పుడు ఒక సాకుగా ఉపయోగపడుతున్నాయి. గాజాలో సామాన్య ప్రజానీకం మీద ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దారుణాలు కళ్ళెదురుగా కనిపిస్తున్నాయి. వాటిని వ్యతిరేకిస్తూ పాలస్తీనా ప్రజానీకానికి సంఘీభావంగా వివిధ పెట్టుబడిదారీ దేశాల్లో తలపెట్టిన నిరసన కార్యక్రమాలను నిషేధించడానికి ఒక సాకుగా ఆ ప్రదర్శనలు "యూదు వ్యతిరేకత" తో కూడుకునివున్నాయని సామ్రాజ్యవాద ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి. అటువంటి నిషేధాలతో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనలు ఆగిపోలేదు. లండన్ లో జరిగిన ఒక ప్రదర్శన విషయంలో పోలీసులు పాలస్తీనా పట్ల పక్షపాత వైఖరిని ప్రదర్శించారంటూ విమర్శించిన బ్రిటిష్ హోంశాఖ మంత్రి సుయెల్లా బ్రేవర్‌మాన్ తన పదవినే కోల్పోవలసివచ్చింది. ఇజ్రాయిల్‌కు సామ్రాజ్యవాదులు మద్దతు కొనసాగించడానికి ఇంకో కారణం ఉంది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు వలసవాద సామ్రాజ్యవాదాన్ని అమలుచేయడం ద్వారానే ఉనికిలోకి వచ్చాయి. ఆ కాలంలో అవి ఆక్కడి స్థానిక జాతుల నిర్మూలనకు నిర్దాక్షిణ్యంగా పూనుకున్నాయి. అదే పనికి ఇప్పుడు తమకు అత్యంత అభిమాన పాత్రురాలైన ఇజ్రాయిల్ పూనుకుంటోంది. అటువంటప్పుడు దానికి తమ సమర్ధన తెలపకుండా ఎలా ఉండగలుగుతాయి ?అన్నింటికన్నా ముఖ్యమైనది ఇంకో కారణం ఉంది. పశ్చిమ ఆసియా ప్రాంతంలో తమకు నమ్మినబంటులాగా ఇజ్రాయిల్ ఇప్పుడు తయారైంది. ఒకప్పుడు అరబ్ ప్రాంతంలో కమ్యూనిజం బలమైన శక్తిగా ఉండేది. దానిని దెబ్బతీసి తన ఆధిపత్యాన్ని నిలుపుకోడానికి సామ్రాజ్యవాదం ఇస్లామిక్ మతోన్మాద శక్తులను బలపరచింది (వాటిలో ఒకప్పుడు హమాస్ కూడా ఉండేది). ఇజ్రాయిల్‌కు సాయుధ తోడ్పాటును అందించడం కూడా ఆ వ్యూహంలో భాగమే. ఒకపక్క ఇజ్రాయిల్ గాజా ప్రాంతంలో నరమేధాన్ని కొనసాగిస్తున్నా, ఐరాస భద్రతామండలి సమావేశాల్లో ఇజ్రాయిల్ తక్షణమే కాల్పుల విరమణ పాటించాలన్న తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా ఓటు చేయడంలో ఆశ్చర్యమేమీ లేదు. ''మానవతా దృక్పథంతో వ్యవహరించి" ఇజ్రాయిల్ తన దాడుల మధ్య కొద్ది విరామం పాటించాలని మాత్రం అమెరికా కోరింది! బహుశా అమెరికా దృష్టిలో మానవతా దృక్పథం అంటే కాల్పులలో మరణించినవారి మృతదేహాలను, గాయపడిన ప్రజలను వేరే చోట్లకు తరలించడానికి అప్పుడప్పుడు కాల్పులను ఆపడమే కాబోలు.గాజా వంటి ప్రాంతాలను బహిరంగ చెరసాలలుగా ఎంతోకాలం పాటు కొనసాగించడానికి ఇజ్రాయిల్ అంత సుముఖంగా ఉంటుందని భావించలేం. పాలస్తీనా ప్రజల ఉనికే తమ భద్రతకు ముప్పు అని ఇజ్రాయిల్ భావిస్తోంది. అందుచేత ఇజ్రాయిల్ దూకుడు ఇలానే కొనసాగితే అది పాలస్తీనా జాతి మొత్తాన్ని తుడిచిపెట్టేవరకూ ఆగదు. ఇజ్రాయిల్‌కు చెందిన నిర్మాణ సంస్థలు తమ వద్ద పని చేస్తున్న పాలస్తీనీయుల స్థానే భారతీయ కార్మికులను నియమించాలని కోరుతున్నాయి. అంటే మూడవ ప్రపంచదేశాల్లో భారీగా నిరుద్యోగులు ఉన్నంత కాలమూ పాలస్తీనా ప్రజలను గాని, మరేదైనా జాతి ప్రజలను గాని నిర్మూలించడం సామ్రాజ్యవాదులకు పెద్ద ఇబ్బంది కలిగించదు.ఈ ''వలసవాద సామ్రాజ్యవాదం" వర్తమాన సామ్రాజ్యవాద దశలో అత్యంత క్రూరమైన, దూకుడు కలిగిన భాగంగా ఉంది. పైగా తన దుర్మార్గాన్ని అది గత కాలంలో తమపై సాగిన హింస, వేధింపుల సాకుతో సమర్థించుకుంటోంది. అందుచేత ఈ తరహా వలసవాద సామ్రాజ్యవాదాన్ని నిలవరించాలి. కేవలం పాలస్తీనా ప్రజల కోసవే గాక యావత్ ప్రపంచ ప్రయోజనాల రక్షణ రీత్యా ఇది అత్యవసరం. కేవలం ప్రపంచ ప్రజానీకపు ఒత్తిడితోనే ఇది సాధ్యపడుతుంది. కొలంబియా, బొలీవియా, దక్షిణాఫ్రికా తదితర దేశాలు ఇప్పటికే ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు తెంచుకున్నాయి. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ప్రపంచమంతటా ప్రజాభిప్రాయం వ్యక్తమౌతోంది. పలు సంపన్న పశ్చిమ దేశాల్లో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ ప్రదర్శనల్లో ఇటీవల కాలంలో ఎన్నడూ చూడనంత పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నారు. స్థానికంగా ఉంటున్న యూదుప్రజలు సైతం ఈ ప్రదర్శనలకు మద్దతు పలుకుతున్నారు. ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తున్నారు. వెల్లువెత్తుతున్న ఈ ప్రపంచవ్యాప్త ప్రతిఘటన మీద పాలస్తీనా ప్రజల భవిష్యత్తు మాత్రమే గాక యావత్ ప్రపంచ ప్రజల భవిష్యత్తు కూడా ఆధారపడి వుంది.




# ఓటంటే..!

ఓటంటే
నీ జేబులో నోటు కాదు
ప్రజాస్వామ్యాన్నిజి
పరిరక్షించే కోటు.
ఓటంటే
సారా చుక్క కాదు
రాజ్యాంగ విలువలను
కాపాడే సిరా చుక్క
ఓటంటే
నీవు తిరిగే బెంజి కాదు
పేదోడికి దొరికే
మూడు పూట్ల గంజి.
ఓటంటే
నీవు కూర్చునే సీటు కాదు
గూడులేని వారికి
నీవిచ్చే ప్లాటు.
ఓటంటే
నీవు తాగే ఖరీదైన బీరు కాదు
సాగు భూమికి
నీవు ఇచ్చే నీరు.
ఓటంటే
నీవు పవళించే పరుపు కాదు
రహదారి భద్రతకు
నీవు వేసే రోడ్డు.
ఓటంటే
నీవు వృద్ధి కావడం కాదు
బడుగు జీవితాలను
నీవు చేసే అభివృద్ధి.
ఓటంటే
నీవు ఇచ్చే తాయిలాలు కాదు
కనీస అవసరాలకు
నీవు ఇచ్చే సౌకర్యాలు.

– కయ్యూరు బాలసుబ్రమణ్యం




సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం: ప్రభుత్వ విప్ గ్రంధి.



భీమవరం, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా 39 లక్షల రూపాయలతో 7వ వార్డ్ మారుతి నగర్లోని వెంకట గణపతి నిలయం నుండి శ్రీనివాస నిలయం వరకు నిర్మించే సీసీ డ్రైన్, బీటీ రోడ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం 36 లక్షల 30 వేల రూపాయలతో మారుతినగర్ పార్కు దక్షిణం వైపు ప్లాట్ నెంబర్ 305 వరకు నిర్మించే సిసి డ్రైన్, బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన, తాసిల్దార్ కార్యాలయం జంక్షన్ నుండి యనమదుర్రు డ్రైన్ బండ్ వరకు రూ .32 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ళ కాలంలో భీమవరం పట్టణాన్ని కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా తమ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ప్రజలు గత పాలకుల హయాంలో జరిగిన అభివృద్ధిని, తమ ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధిని గుర్తించారని అన్నారు. ప్రతిపక్షాలు కేవలం తమ ఉనికిని చాటుకోవడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఒక ప్రక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయి లోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి శాయశక్తులా కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఈ త్రినాధరావు, గూడూరి ఉమాబాల, చిన్నమిల్లి వెంకట రాయుడు, తోట బోగయ్య, దెందుకూరి ప్రభావతి, గాదిరాజ రామరాజు, గూడూరు రాధాకృష్ణ, పెన్నాడ శ్రీను, చెల్లబోయిన సూర్య ప్రకాష్, పంపన శ్రీనివాస్ రావు, గంట సుందర కుమార్, కొత్తల కృష్ణబాబు, కముజు చిన్న, వాసర్ల ప్రవీణ్, బొత్స ధర్మా, మింది అప్పలరాజు, రాట్నాల నాగేశ్వరరావు, గుంటి ప్రభువు, ఎండి కరిముల్లా భాష, జంగం మాణిక్యాలరావు, కురిసేటి కాశి, మానేపల్లి నాగన్నబాబు, ఏవిఆర్ సభాపతి, కొప్పర్తి వీరరాఘవులు, గ్యాస్ రంగా, కోయ శ్రీరామమూర్తి, బొండా గుప్తా, రామాయణం సత్యనారాయణ, మెట్టా మురళి, చింతలపాటి సుబ్రమణ్య రాజు, ఎండి ఖురేషి, వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, కొల్లి ప్రసాద్, తాళ్లపూడి పరమేశ్వరరావు, జవాది సత్తిబాబు, పాలపర్తి జోన, ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సుఖసంతోషాల కోసం గణపతి హెూమం ప్రారంభం



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:పోరుమామిళ్ల భక్తుల సుఖసంతోషాల కోసం గణపతి హెూమం ప్రారంభం చేశామని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో గణపతి హెూమం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం గణపతి హెూమం అత్యంత పవిత్రంగా, శాస్త్రృత్తంగా నిర్వహించబడుతుందన్నారు. భక్తులు రూ 2000 రూపాయలు కడితే సంవత్సరం మొత్తం ప్రతి బుధవారం గణపతి హెూమం వారి గోత్రనామాలతో నిర్వహించబడుతుందన్నారు. మొదటి బుధవారం ప్రారంభమైన ఈ హెూమానికి విశేష స్పందన లభించిందన్నారు. గణపతి హెూమం నిర్వహించడం వలన నర దిష్టి తొలగి వ్యాపార అభివృద్ధి, ఉద్యోగ ఉన్నతి, సంతాన ప్రాప్తి, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆలయ అర్చకులు సంజీవ్ కుమార్ శర్మ పేర్కొన్నారు. గణపతి హెూమం ఒకటే కాకుండా శ్రీ సూక్తి, పురుష సూక్తి, విశ్వక్సేన ఆరాధన నిర్వహించబడును. ఇప్పటివరకు 44 మంది ఈ హెూమంలో భాగస్వామ్యులయ్యారని ఇంకా 66 మందికి అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కార్తీక మాసంలో 30 రోజులు ప్రతిరోజు ఆకాశదీపం ఏర్పాటు చేశారఅని ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినిగా పరుచుకోవాలని కోరారు.మొదటి బుధవారం హెూమంలో పాల్గొన్నవారు దియ్యాల శ్రీనివాసులు (ప్రగతి) దంపతులు, కాకర్ల బాలుడు దంపతులు, పుల్లారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తా గిరిప్రణిత్ రెడ్డి, బయన నాగేందర్ రెడ్డి, పెద్దిరెడ్డి నరసింహారెడ్డి భక్తాదులు. పాల్గొన్నారు. హెూమం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో టిడిపి నేతలతో జ్యోతులు నెహ్రూ సమావేశం



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి.: జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వీళ్లంతా వివిధ గ్రామాల నుంచి వచ్చారు కాబట్టి అన్ని గ్రామాలను పరిగణంలోకి తీసుకొని ఒక్కటిగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ కమిటీలో గేదెల పెద్ద సుబ్బారావుని గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నియమించడం పత్తి హనుమంతరావుని జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. కర్రి బండి బుల్లి నాగరాజుని ఉపాధ్యక్షుడిగా కాటా కృష్ణను ఆర్గనైజర్ సెక్రెటరీగా. కొల్లుపూరి తేజను ఆర్గనైజర్ సెక్రెటరీగా. కొడమంచిలి విజయకుమార్ ను ఆర్గనైజర్ సెక్రెటరీగా. అజయ్ కుమార్. సెక్రెటరీగా బందుల రాంబాబు. సెక్రెటరీగా కామి శెట్టి నాగేశ్వరరావు. సెక్రటరీగా బురయ్య కాపు. ట్రెజరీగా కుప్పాల ఏసు. వీరితో పాటు గా మండల ఉపాధ్యాక్షులుగా సిద్ద సత్యనారాయణ,నియోజవర్గ మహిళా ఉపాధ్యాయురాలుగా అడపా లక్ష్మీ స్వరోజిని . నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పెనుమకుల రత్నం. గ్రామ మహిళా ప్రెసిడెంట్ తొట్టిపూడి మణి, జనరల్ సెక్రటరీ గా చంద్ర ఝన్సీ మొత్తం పార్టీ కమిటీ లను టిడిపి పార్టీ కార్యవర్గమును ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు దాకా వివిధ గ్రామాల నుంచి వచ్చారు కాబట్టి పార్టీ ఆర్గనైజేషన్ సరిగ్గా లేకపోవడం జరిగింది. ఇప్పుడు కమిటీ వేయడం జరిగింది కాబట్టే ఆర్గనైజేషన్ పార్టీ క్రమశిక్షణతోని పట్టుదలతోనే పనిచేసే పార్టీని మరింత బలోపాతం చేయడానికి ఉద్దేశంతోనే బాధ్యతలు అన్నీ అప్ప చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు తైలం గంగాధర్, బూత్ ఇన్చార్జ్ చెన్నకేశవులు తైలం వీరబాబు,లంక పోసియ్య, హరి,పండు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తాం... జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర



జగ్గంపేట, ప్రజాపాలన ప్రతినిధి:జగనన్న కాలనీలలో రహదారులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకపోతే తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. రహదారులు నిర్మించాలని అడుగుతుంటే పోలీసు కేసులు పెడతామని బెదిరించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి, బావాజిపేట, వెదురుపాక గ్రామాలలో జగనన్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గుమ్మళ్ళదొడ్డిలో జనసేన తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది" కార్యక్రమంలో సూర్యచంద్ర పాల్గొన్నారు. బాధితుల నిరసన విషయాన్ని తెలుసుకుని గుమ్మళ్ళదొడ్డి వచ్చిన గోకవరం తహశీల్దార్ శ్రీనివాస్ గారి ముందు సూర్యచంద్ర సమస్యలను ఏకరువు పెట్టారు. ఇళ్ళ స్థలాలు ఇచ్చే ముందు లే ఔట్ లో రహదారులు, అంగన్వాడిలు, పాఠశాలలు తదితర వాటిని ప్లాన్ లో రూపొందిస్తారని నాలుగు సంవత్సరముల తర్వాత ఇప్పుడు పోలవరం కాలువకు రహదారి ఏర్పరిచామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి కలెక్టరు గారికి లేఖ ద్వారా తెలియజేస్తానని తహశీల్దార్ చెప్పడంతో ఆందోళన విరమించారు. సాధ్యమైనంత తొందరలో సమస్యలని పరిష్కరించకపోతే తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సూర్యచంద్ర పేర్కొన్నారు.

## తీరప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక దృష్టి



నరసాపురం, నవంబరు 22 (ప్రజాపాలన ప్రతినిధి) :తీర ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని రాష్ట్ర పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం స్థానిక కాటన్ పార్కు లో ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతితో కలసి మంత్రి సీదిరి అప్పలరాజు ఆక్వా యూనివర్సిటీ మొదటి సంవత్సరం 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు అడ్మిషన్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ తీరప్రాంతంలో వెలుగులు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని స్థానిక శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అవిరామ కృషితో మరెన్నో పథకాలు రాబోతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ఆక్వా యూనివర్సిటీ, ఫిషింగు హార్బరులలో నేడు ఆక్వా యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు అడ్మిషన్ల పత్రాలను అందజేశామని, క్లాసులు ప్రారంభం కానున్నాయని త్వరలో ఫిషింగు హార్బరు పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. నూతన జిల్లాని శాసించే స్థాయిలో తీర ప్రాంతమైన నరసాపురం నియోజక వర్గం రూపుదిద్దుకుంటుందని మంత్రి అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నరసాపురం నియోజక వర్గం, తీర ప్రాంతంపై చూపిస్తున్న ప్రేమ మరచిపోలేని సంఘటనని అన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి సీదిరి అప్పలరాజు ఎంతో కృషి చేస్తున్నారని ఇది తీరప్రాంత అభివృద్ధికి ఒక గొప్ప మైలురాయని అన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో ఎక్కువ నిధులు, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి మంచి ప్రోత్సహం కల్పించారని ఆయన అన్నారు. దేశంలో ఆక్వా యూనివర్సిటీ ఇది మూడవదని, మన ప్రాంతంలో నెలకొల్పడం మొదటి సంవత్సరంలోనే 60 సీట్లు పూర్తి అయ్యాయన్నారు. పేరుపాలెం బీచ్ మూడవ బీచ్ గా నమోదు అయ్యిందని రెండోసారి బీచ్ ఫెస్టివల్ నిర్వహించి మరిన్ని నిధులు తీసుకువచ్చి బీచ్ ను మరింత అభివృద్ధి చేసి పర్యాటకరంగం ద్వారా యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రసాదరాజు అన్నారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ విద్యా, వైద్యం సక్రమంగా ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుందని, తీరప్రాంతం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, పలువురు నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన టిడిపిల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై నిరసన




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట నియోజకవర్గంలో అధ్వానంగా మారిన రోడ్లను వెంటనే నిర్మించాలని జనసేన టిడిపి పార్టీల ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామం నుండి కిర్లంపూడి వరకు 3 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి సంయుక్త నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జగ్గంపేట నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా కానీ ఎంతో అధ్వానంగా ఉన్న ఈ రోడ్డును ఏ నాయకుడు కూడా పట్టించుకోకపోవడం చాలా దురదష్టకరం అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరైనా కానీ ఇలాంటి రోడ్లపై ప్రయాణం చేయాలంటే చాలా భయబ్రాంతులకు గురవుతున్నారు. కాన్పు కోసం గర్భిణీ స్త్రీలు ఎవరైనా ఇలాంటి రోడ్లపై హాస్పిటల్ కి వెళ్ళాలంటేనే చాలా భయపడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిచిన నెల రోజులలోనే పాడైపోయే గుంతలు, గతుకులు మయంగా మారిన అన్ని రోడ్లు నిర్మించే ప్రక్రియ మొదలుపెట్టి పక్కా రోడ్లుగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.








కావలెను

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315












## ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వం ధ్యేయం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి:సంక్షేమ పాలన జగన్ ప్రభుత్వంతోనే సాధ్యమని వైఎస్ఆర్సిపి బ్రహ్మంగారి మఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి అన్నారు, బుధవారం దిరసవంచ పంచాయతీలో వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాలు బోర్డు ఆవిష్కరించి వైసిపి జెండా ఎగుర వేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రత్నకుమార్, మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ రాజా నాయుడు, దిరసవంచ సర్పంచ్ రాళ్లపాటి అమిర్ భాషా, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, సచివాలయ కన్వీనర్ జోగయ్య, సోమిరెడ్డి పల్లె ఎంపిటిసి ఈశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఆలీవర్, సర్పంచులు, గృహ సారధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

## ఆస్కాలో నేషనల్ సెక్రటరీగా బాలభాను



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 22:ఆనందపురం మండలంలోని సోంట్యాం గ్రామానికి చెందిన కట్టమురి బాలభాను ఆస్కాలో నేషనల్ సెక్రటరీగా నియమితులయ్యారు.బాలభాను 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సీనియర్ మాస్టర్గా మార్షల్ ఆర్ట్స్ లో సాంట్యాం గ్రామంలో ఇండోర్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు.ఈ మేరకు ఆస్కాలో నేషనల్ సెక్రటరీగా కమిటీలో నియమితులైనట్లు పేర్కొన్నారు.ఈ మేరకు మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు సుమన్ అభినందించారన్నారు. తమపై నమ్మకంతో సెక్రటరీగా నియమించినందుకు గ్రామీణ ప్రాంతాల్లో మార్షల్ ఆర్ట్స్ నలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, జడ్పీ హైస్కూల్ విద్యాసంస్థలలో ఎస్.ఎఫ్.ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సందీప్, మండల నాయకులు చారి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో పరివర్తన 2.0 కార్యక్రమం

### గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్ఈబి సీఐ పి.అశోక్






జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ డాక్టర్ ప్రేమ్ కాజల్ ఆదేశాల ప్రకారం స్థానిక ప్రత్తిపాడు ఎస్ఈబి స్టేషన్ పరిధిలో గల శంఖవరం,ఏలేశ్వరం మండలాల్లో విస్తృతంగా దాడులు చేసి పెద్దనాపల్లి కాలువ గట్టు సమీపంలో నాటు సారాయి తయారీకి పనికి వచ్చే 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 5 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని సాపిరెడ్డి సతీష్ అను వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేశామని,అలాగే కత్తిపూడి ఎస్సిపేటలో అరుగుల గంగారావు నుండి 05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసికొని కేసు నమోదు చేసి 110 సీఆర్పీసి ప్రకారం మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్ఈబి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్ తెలిపారు.అనంతరం ఏలేశ్వరం పెద్దనాపల్లి గ్రామంలో నాటు సారాయి,గంజాయి నిర్మూలనకు గ్రామస్తులతో కలిపి పరివర్తన 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ దాడుల్లో ఎస్ఈబి సబ్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు,హెడ్ కానిస్టేబుల్స్ కృష్ణార్జున,వెంకన్న దొర,కానిస్టేబుల్స్ వీరభద్రరావు,రాంబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి అప్పలరాజు



నరసాపురం, నవంబరు 22 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని11వ వార్డులో రూ.1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన 40 షాపుల సముదాయం, ఫిష్ మార్కెట్టును ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతితో కలసి రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల వ్యాపార అభివృద్ధికి ఫిష్ మార్కెట్ ఎంతో ఉపయోగకరమని దీనిని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తాజా, క్వాలిటీ చేపలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ తీరప్రాంత మత్స్య కారుల జీవన స్థితిగతులు మారుటకు ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి నాణ్యమైన సముద్ర ఉత్పత్తులను అందించి మంచి సేవలు అందించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని వీటిని మత్స్యకారులు ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని కలెక్టరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, తహాశీల్దారు ఎస్.ఎం ఫాజిల్, మునిసిపల్ కమీషనరు కె వెంకటేశ్వర రావు, మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరు బంధన పూర్ణచంద్రరావు, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు అండ్రాజు చల్లారావు, జడ్పిటిసిలు తిరుమాని బాపూజీ, బొక్కా రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బీసీలరా ఏకంకండి..




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేతృతంలో ఏర్పడిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆదరించి బీసీ సీఎం అయ్యేందుకు కృషి చేయాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కడప జిల్లా పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు బద్వేల్ గురుమూర్తి పేర్కొన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యధిక జనాభా గల బీసీలు ఏకమైతే రాష్ట్రంలో బీసీ రాజ్యం వస్తుందని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ కలలు కన్నా రాజ్యం రావాలంటే బీసీలు ఎంత ఏకమై రాబోయే ఎన్నికలలో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు బీషలను ఉద్ధరిద్దామని ఉన్న ప్రభుత్వాలు బీసీ కమిషన్ వేసరేగాని నిధులు లేని కమిషన్ మాకు ఎందుకని ఈ కమిషనర్ ద్వారా ఈ యొక్క బీసీ లబ్ధి పొందడం జరిగిందా అని ప్రశ్నించారు నిధులు లేని కమిషన్ కాదు జనాభా ప్రాధికా దిన రిజర్వేషన్లు కావాలని శాసనసభలో బీసీల గొంతు వినిపించడానికి అందరూ ఏకం కావాలని అన్నారు మొత్తం కడప జిల్లాలో ఏడు శాసనసభ స్థానాలు ఉంటే ఒక స్థానం కూడా బీసీలకు కేటాయించకపోవడం దుర్మార్గమని చర్యని అన్నారు అత్యధిక జనాభా గల బీసీలను విస్తరించడం వారి పతనానికి నాందేని ఓట్లు మావి సీట్లు నీవాయని ప్రశ్నించారు ఇప్పటికైనా బీసీల ఐక్యత కోసం విచ్చేసి ఆల్ తెలుగు ప్రజా పార్టీని గెలిపించాలని అన్నారు అంబేద్కర్ జ్యోతిరావు పూలే పెరియర్ వంటి నాయకుల స్ఫూర్తితో బీసీలంతా ఏకమై బీసీ అభ్యర్థిని సీఎం చేయుటకు కృషి చేయాలన్నారు గౌరవనీయులు శివ భాగ్య రావు గారి ఆశించిన సిద్ధాంతాన్ని అందరూ గౌరవించాలని ఎస్సీ ఎస్టీ బుద్దిస్ట్ మైనార్టీలంతా బిసి అభ్యర్థిని సీఎం చేయుటకు ముందుకు వచ్చారని కాబట్టి రాష్ట్రంలోని బీసీలు ఎంత సంఘటితంగా రాబోయే ఎన్నికల్లో ఆల్ తెలుగు ప్రజా పార్టీని గెలిపించాలని కోరారు.

## బహుజనుల రాజ్యాధికారమే బిఎస్పి లక్ష్యం




పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా పోరుమామిళ్ల బహుజనుల రాజ్యాధికారమే బిఎస్పీ లక్ష్యమని బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ సగిలి గురప్ప అన్నారు. బుధవారం పోరుమామిళ్లలోఅంబేద్కర్ సర్కిల్లో మీడియాతో మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార చైతన్య సభ డిసెంబర్ 6న పోరుమామిళ్లలోని విజన్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు కార్యక్రమంలో డిఎస్ జయరాం, డిస్టిక్ ప్రెసిడెంట్, సి బాలచంద్ర వైస్ ప్రెసిడెంట్, ఎం గౌస్ పీర్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు,పి అశోక్ బద్వేల్ నియోజకవర్గం సెక్రటరీ, డి హరి యాదవ్ మైదుకూరు నియోజకవర్గం సెక్రటరీ, బి రాజు బద్వేల్ నియోజకవర్గం కార్యనిర్వాహక అధ్యక్షులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేత

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు.



గోకవరం ప్రజా పాలన నవంబర్ 22.: జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు. ప్రజలకు అందజేస్తున్నామని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రం గోకవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీపీ 15 ఏళ్ల పైబడిన వారి కోసం ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనునట్లు ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు తెలిపారు. ఈ పోటీలు మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయాలు వాలంటరీ ఆధ్వర్యంలో త్వరలో కుల గణన చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రైతులు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి పరిశీలన చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విశ్వశక్తి భారత్ అనే కార్యక్రమం ద్వారా ఒక ఐఆర్ఎస్ అధికారి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు వస్తారన్నారు. ఆయన రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతులు ఎరువులు పంపిణీ, వ్యవసాయానికి రుణాలు పంపిణీ, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను పరిశీలించి ఒక నివేదిక తయారు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కె. పద్మజ్యోతి, పంచాయతీ కార్యదర్శి టెంకాల శ్రీనివాసరావు, బిల్ కలెక్టర్ అబ్రహం, ఎంపీటీసీ తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై మంత్రి మేరుగ నాగార్జున ఫైర్




ప్రకాశం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిపై మంత్రి మేరుగ నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంలో పురందేశ్వరి స్వాగతించటంలో తప్పులేదని, చంద్రబాబు వదిన కావటం వల్ల స్వాగతించి ఉండవచ్చన్నారు. పురందేశ్వరిని బీజేపీ అధ్యక్షురాలిగా పెట్టింది చంద్రబాబు కుటుంబం కోసమేనని మండిపడ్డారు."చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంలో పురందేశ్వరి స్వాగతించటంలో తప్పులేదు. చంద్రబాబు వదిన కావటం వల్ల స్వాగతించి ఉండవచ్చు. పురందేశ్వరిని బీజేపీ అధ్యక్షురాలిగా పెట్టింది చంద్రబాబు కుటుంబం కోసమే. ఆమె ఇటీవలి కాలంలో మా ప్రభుత్వంపై కర్కశత్వంతో మాట్లాడుతున్నారు. ఎన్టీఆర్ మద్యపాన నిషేదం చేయాలని నిర్ణయం తీసుకుంటే.. చంద్రబాబు మద్యాన్ని ఏరులై పారించారు." అని మంత్రి మేరుగ నాగార్జున విమర్శించారు.

# దళారీ వ్యవస్థ లేని పాలనకు శ్రీకారం చుట్టిన గొప్ప నాయకుడు జగనన్న: అవంతి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి : ఆనందపురం మండలం (గొట్టిపల్లి పంచాయతీ) – సచివాలయం కోడ్ (10390278) - 22-11-2023 - బుద వారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం లో గల ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ లో మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన లో అవంతి శ్రీనివాసరావు పాల్గోవడం జరిగింది.పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావు గారి కి సర్పంచ్ గంటా జగదీశ్వర్రావు – యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ ఆద్వర్యం లో స్థానికులు అడగడుగునా సాదర స్వాగతం పలకడంపర్యటన లో బాగంగా అవంతి గారు గొట్టిపల్లి పంచాయతీ లో మొదటి రోజు (9 కస్టర్లు) లలో 483 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలు కు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన పై ప్రజలు కు వివరించి ప్రచారం చేయడం జగన్ మోహన్ రెడ్డి గారి పరిపాలన పై అవంతి గారు ప్రజలు అబిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రి గా జగన్ గారు నియోజకవర్గం లో యంయల్ఏ గా మీరే రావాలని సంతోషం తో వారి అభిప్రాయం చెప్పడం ప్రజలతో అవంతి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ నాలుగు ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మీకు సంక్షేమ పథకాలు అందించిన వైసిపి ప్రభుత్వ పాలన మీకు నచ్చి మళ్ళీ ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి గారే కావాలి అనుకుంటే ప్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు. గొట్టిపల్లి పంచాయతీ లో గల యస్సి కోలనీ – బిసి కోలనీ – యాత పేట – గొట్టిపల్లి కళ్ళాలు లలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగగా – అవంతి గారి దృష్టిలో పెట్టిన సమస్యలు

1) జగనన్న కోలనీ ఇళ్ళు మంజారు చేయాలని,2) 500 లీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని,3) త్రాగునీరు పైపులు పగుళ్ళు వలన నీరు సరిగ్గా అందడం లేదు మరమ్మతులు చేసి త్రాగునీరు అందేలా చూడాలనిలి

4) సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని,పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్పరిశీలన చేసి అందేలా చేయాలని,సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.సమస్యలు విని సమస్యలు పరిష్కారం కి శ్రీకారం చుట్టిన అవంతి గారికి స్థానికులు సంతోషం దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆనందపురం మండలం వైసిపి శ్రేణులు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్: ఒమ్మి బిందుమాధవి




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని,భారత రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తూ, పేదల అభ్యున్నతికి,సామాజిక, ఆర్థిక,రాజకీయ న్యాయాన్ని బిసి,యస్ సి, యస్ టి, మైనారిటీల కు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి అభ్యున్నతిని కల్పిస్తూ,ప్రభుత్వ ఫలాలు అందరికీ అందిస్తూ, పేదలు ఆత్మగౌరవం తో బ్రతికేలా గడప వద్దనే పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి అని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి అన్నారు. ఈరోజు జగ్గంపేట గ్రామములో సచివాలయం 1 పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె విశిష్ట అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జగ్గంపేట ఎంపీడీఓ వసంతకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా జేసియస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్, జగ్గంపేట మండల జేసియస్ కన్వీనర్ బందారు రాజా ముఖ్య అతిధుల గా పాల్గొన్నారు. ముందుగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డ్ ని ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బందారు రాజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి మరల జగన్ గారిని ముఖ్యమంత్రి ని చేసుకోవాలని కోరారు. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు రెండు కళ్లుగా జగన్ పరిపాలన సాగిస్తున్నారరని, నాడు - నేడు ద్వారా స్కూల్స్ అభివృద్ధి పరచడం, హాస్పిటల్స్ అభివృద్ధి పరచడం, గ్రామాలలో సచివాలయ బిల్డింగ్ లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం, విలేజ్ క్లినిక్ ల నిర్మాణం చేశారని, నూతన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులు చేయిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని అన్నారు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త, నాయకులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొనాలని, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు బాధ్యతగా పనిచేసి ప్రతి ఇంటికి తిరుగుతూ వారికి అందిన లబ్ధిని వివరించాలని, చంద్రబాబు2014 లో ఇచ్చిన హామీలు ఎలా తుంగలో త్రొక్కడో వివరించాలని అన్నారు. ఈ ఎన్నికలు పేదలకు పెత్తందార్లకు మధ్య ఎన్నికలని తెలియజేసి పేదల ముఖ్యమంత్రి జగన్ ని మరల ముఖ్యమంత్రి చేయాలని కోరారు.గ్రామ స్వరాజ్య స్థాపనకు ఏర్పడ్డ సచివాలయ వ్యవస్థ ను వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలు నిబద్ధతతో అందించి మీపై జగన్ నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. తదుపరి జగ్గంపేట కోనేటి వీధిలో పార్టీ జెండాను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, ఎంపీటీసీలు గొల్లపల్లి పద్మా శ్రీనివాసు, చిట్టిమాని తులసీ సత్యనారాయణ, చెరుకూరి మేరీవిజయ జయరాజు, వార్డు మెంబర్ కాకి సాయి,పలువురు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు, పార్టీ కార్య కర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి:బా బు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భా గంగా పట్టణంలో 18వ వార్డు యర్రయ్య బజారులో 18 వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు ఆధ్వర్యం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య నారా చం ద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరి స్తూ ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాం డ్లను పంపిణీ చేస్తూ భవిష్యత్తు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అంతేకాకుండా ఇప్పుడున్న ప్ర భుత్వం మీకు ఏం చేసిందో రాబోయే నారా చంద్రబా బు నాయుడు ప్రభుత్వం ఏం చేయబోతుందో నిష్పక్ష పాతంగా తెలుసుకుని మీరు టిడిపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకొని మన రాష్ట్ర అభి వృద్ధిని చేసుకోవాలని ప్రజలను కోరారుఈ కార్యక్ర మంలోపట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెం కటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, నీటి సంఘం షేక్ అక్బర్, షేక్ షరీఫ్, షేక్ ఉమ్మర్, షేక్ ఖాసిం,తూమాటి పరుశురాం, తూమాటి సైదా బాబు, బత్తిన శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గుంతల రోడ్లపై తెదేపా, జనసేన నేతల నిరసన



నరసాపురం, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఇరు పార్టీల ఆదేశాల మేరకు తెదేపా- జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా బుధవారం అధ్వానంగా తయారైన మొగల్తూరు మండలం పేరుపాలెం సెంటరు నుంచి ముత్యాలపల్లి మోడి వెళ్ళే రోడ్డుపై గుంతల ఆంధ్రాకు దారేది నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఇంచార్జిలు పొత్తూరి రామరాజు, బొమ్మిడి నాయకర్ లు పాల్గొని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి గుంతల రోడ్లపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్, పొత్తూరి రామరాజులు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడి అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలతో కూడిన పాలన నడుస్తోందని విమర్శించారు. రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేని చేతకాని ప్రభుత్వం కారణంగా ప్రమాదాలకు గురై వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పి తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, గుబ్బల నాగరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపీకృష్ణ, వర్ధనపు వరప్రసాద్, నిప్పులేటి తారకరామారావు, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, మేడిది సౌజన్య ప్రభాకర్, కొల్లాటి బాలకృష్ణ, బొక్కా లక్ష్మణరావు, అందే దొరబాబు, లక్కు బాబీ, దాసరి కృష్ణాజి, మారెళ్ల సుబ్రహ్మణ్యం, పేరుపాలెం వెంకన్న, పాలా రాంబాబు, ఉప్పులూరి రాంబాబు, బస్వాని ఏడుకొండలు, సత్తినేని సర్వేశ్వరరావు, దాసరి నాగరాజు, కడలి మోహనరావు, బొల్లా చంటి పెద్ద సంఖ్యలో నియోజకవర్గ జనసేన, తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోను యథాతథంగా అమలు చేసిన ఏకైక ప్రభుత్వం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలోనే మేనిఫెస్టోను యథాతథంగా అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58 వ డివిజన్ కృష్ణా హెూటల్ సెంటర్లోని 252 వ వార్డు సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘన నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం వద్ద లబ్ధిదారులకు అందిన సంక్షేమ జాబితాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. చేసిన మేలును సగర్వంగా చెప్పుకునేలా సీఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందున్నవీ, లేనివీ అని అడిగిన ప్రభుత్వం దేశంలోనే మరొకటి లేదని చెప్పుకొచ్చారు. 252 వ వార్డు సచివాలయ పరిధిలోనే గత నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా 10 కోట్ల 33 లక్షల 22 వేల 589 రూపాయల మేలు చేకూర్చగా.. నాన్ డీబీటీ ద్వారా 8 కోట్ల 53 లక్షల 25 వేల 334 రూపాయలు.. మొత్తంగా 18 కోట్ల 86 వేల 47 వేల 923 రూపాయల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన హామీల అమలుపై ఇంటింటికి వచ్చి ఆరా తీసిన సందర్భం ఒక్కటీ లేదని గుర్తుచేశారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంతకం చేసినప్పటి నుండి అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పనిచేస్తున్నారని.. అటువంటి నాయకుడిని మరోసారి నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి కొవ్వలి అండ



నరసాపురం, నవంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడ్డ బాధితుడికి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. పట్టణంలోని మిషన్ హైస్కూల్ రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి చించినాడ శ్రీనివాసుకు చెందిన శ్రీనివాస కూల్ డ్రింక్స్ షాపు పూర్తిగా దగ్ధమయింది. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న నరసాపురం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు శబరిమల యాత్రలో ఉన్న కారణంగా బాధితుడు చించినాడ శ్రీనివాసును ఆర్థికంగా ఆదుకోవాలని తన అనుచరులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ కొవ్వలి జయలక్ష్మి, నిమ్మకాయల రశ్మితలు అగ్ని ప్రమాదంలో జీవనోపాధిని కోల్పోయిన బాధితుడు చించినాడ శ్రీనివాసును పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో షాపును కోల్పోయి ఆర్థికంగా నష్టపోయిన తనకు తక్షణమే స్పందించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు బాధితుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు అభిమానులు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన కొవ్వలి - అయిష్ట సీనియర్ టెన్నిస్ పోటీలు




నరసాపురం, నవంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :సమాజ హితం కోరుతూ విద్యా, వైద్య, ఆధ్యాత్మిక, క్రీడా రంగాలలో సేవలందించేందుకు తన సంపాదనలో 90 శాతం ధనాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అభినందనీయుడని భగవంతుని కరుణా కటాక్షాలతో ఆయన మరింత ఉన్నత స్థితికి చేరి భవిష్యత్తులో సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కొవ్వలి- అయిష్ట ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వాహకులు కొనియాడారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలోని పోలిశెట్టి సీతారామయ్య టెన్నిస్ కోర్టులో ఈనెల 17వ తేదీన ప్రారంభమైన కొవ్వలి- అయిష్ట ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలు మంగళవారం ముగిసాయి. 45 నుండి 75 ప్లస్ సంవత్సరాల వయసు క్రీడాకారులకు సింగిల్స్, డబుల్స్ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ 45 సంవత్సరాలు పైబడిన వారికి కుటుంబ బాధ్యతలతో పాటు శారీరిక ఇబ్బందులు కూడా ఉంటాయని వాటిని అధిగమించి 85 సంవత్సరాల వయసులో కూడా మంచి శారీరక దృఢత్వంతో టెన్నిస్ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవడం గొప్ప విషయమని పోటీలలో గెలుపొందిన క్రీడాకారులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ క్రీడా పోటీలకు తాను ఆర్థిక సహకారం అందజేస్తానని ఆయన తెలిపారు. అనంతరం 45 నుండి 85 సంవత్సరాల విభాగాలలో గెలుపొందిన సింగిల్స్, డబుల్ విభాగాల విజేతలకు కొవ్వలి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ టోర్నమెంట్ నిర్వాహకులు రెడ్డప్ప ధవేజీ, కానూరి శ్రీనివాస్, జానుపాముల అప్పాజీ, రాయుడు పెద్దిరాజు, షేక్ బుల్లి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్లింపులు లేక కుటుంబాలు ఛిద్రం

### ప్రభుత్వ శాఖల పనులు చేసే కాంట్రాక్టర్ల ఆవేదన

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 22: కాంట్రాక్టర్ల దీర్ఘకాలిక




బకాయిలు, అసంబద్ధ చెల్లింపులు, అపరిష్కృత సమస్యలపై బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) మద్దతు ప్రకటించింది. ఆ సంఘం ఏపీ శాఖ అయిన స్టేట్ ఆఫ్ ఏపీ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు బెజవాడలో జరుగుతున్న ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. బాయ్, సాబ్స్కా సంఘాల నుంచి పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు హాజరై ధర్నాచౌక్‌లో తమ గళం వినిపించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు చెరువు రామకోటయ్య మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు సకాలంలో బకాయిలు చెల్లించలేకపోవడం వలన వడ్డీల భారం తో తీవ్రంగా సతమవుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ల ఆవేదన ను ప్రభుత్వం అర్ధం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు . రాఘవరావు ప్రసంగిస్తూ బిల్లులు చెల్లించక పోవడం వలన పనులు నిర్వహణ లో స్థబ్దత ఏర్పడి దీనిపై ఆధారపడ్డ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కే. శేఖర్ బాబు మాట్లాడుతూ అనేక పనుల నిమిత్తం వడ్డీలకు సొమ్ములు తెస్తున్నామని, బిల్లు చెల్లింపుల్లో ఆలస్యం కావడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సోదర కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల్లో పెండింగ్ పడిపోయాయని, తక్షణమే బిల్లులు చెల్లించాలని బాయ్, సబ్స్కా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘాల ప్రతినిధులు ఎన్. నాగేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి, పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పేదల జీవితాలలో వెలుగులు నింపుతుంది



కలసపాడు, ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పేదల జీవితాలలో వెలుగులు నింపుతుందని, వారు మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా అన్నారు. కలసపాడు మండలం ఎగురామపురం సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు సంక్షేమ లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు అనంతరం సచివాలయ ఆవరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన ప్రతి హామీని అమలు చేశారని అన్నారు ప్రజలు ఆలోచించి గత ప్రభుత్వానికి ప్రస్తుత వైయస్సార్సీపి ప్రభుత్వానికి మధ్య తేడాలను గుర్తించాలని అన్నారు రాబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అంకన గురువి రెడ్డి , రామకృష్ణారెడ్డి, సుదర్శన్, చిత్తా రాజశేఖర్ రెడ్డి, వావిళ్ళ ప్రభంజన్ కుమార్,పురుషోత్తం రెడ్డి,సురేష్ ఈ ఓ పి ఆర్ డి మురారి, సచివాల సిబ్బంది గోసారుదులు వాలంటీర్లు పాల్గొన్నారు

## సంక్షేమానికి సారథులు వాలంటీర్లే: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 22ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో ఉక్కు కళావేదిక నందు పట్టణ వాలంటీర్లతో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉ ద యభాను సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సం దర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ వలంటీర్ వ్య వస్థ దేశంలోనే గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకుందని, లాభాన్ని పట్టించుకోకుండా సేవే పరమావధిగా వలం టీర్లు ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో 2 లక్షల 60 వేలమంది వలంటీర్లు లక్షల మందికి పైగా లబ్ధిదా రులకు సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తు న్నారని పేర్కొన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ప్రభు త్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను అలా గే పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి మ రింతగా వాలంటీర్లుతీసుకువెళ్లాలన్నారు. ప్రధాన స మస్యగా ఉన్న టిడ్కో లబ్ధిదారులకుత్వరలో ఇల్లు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆల స్యా నికి కారణం కేవలం గత టిడిపి ప్రభుత్వం మాత్రమేన ని చెప్పారు. ఇది ప్రజలకి తెలియజేయాలన్నారు.రా ను న్న రోజుల్లో వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉం టుం దని, ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు మరిం తగా చేరవేయాలని కోరారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## నితిన్ "ఎక్స్ట్రా ఆర్డినరీమ్యాన్'నుండిఇంట్రెస్టింగ్ అప్డేట్!

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ వక్కంతం వంశీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్. ఈ చిత్రం లో యంగ్ బ్యూటీ శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తుంది. డిసెంబర్ 8, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం కి సంబందించిన మరొక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను మేకర్స్ నేడు రిలీజ్ చేయడం జరిగింది. ఈ చిత్రం కి సంబందించిన మ్యూజికల్ ప్రమోషన్స్ షురూ కానున్నాయి. మాస్ నంబర్ ను సెట్స్ లో షూట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రం కి సంబందించిన ట్రైలర్ అప్డేట్ ను కూడా త్వరలో వెల్లడించనున్నట్లు తెలిపారు. శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి హరీష్ జయరాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు.



## ప్రముఖ స్ట్రీమింగ్ యాప్స్ లో వచ్చేసిన "ఓపెన్ హైమర్"




హాలీవుడ్ ప్రముఖ ఫిల్మ్ మేకర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన రీసెంట్ చిత్రం ''ఓపెన్ హైమర్'' తో మరోసారి ఇంటర్నేషనల్ బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటాడు. ఓటిటి సెన్సేషన్ "పీకీ బ్లైండర్స్" ఫేమ్ నటుడు కిలాన్ మర్ఫీ మెయిన్ లీడ్ లో ఓపెన్ హైమర్ జీవిత చరిత్ర ఆధారంగా నోలన్ తెరకెక్కించిన ఈ చిత్రం తన కెరీర్ లో మరో బెస్ట్ వర్క్ గా నిలిచింది. అయితే బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం సుమారు 1 బిలియన్ వసూళ్లు అందుకున్న ఈ చిత్రం ఓటిటి రిలీజ్ కోసం చాలా మంది ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఎదురు చూసారు. అయితే ఇప్పుడు ఫైనల్ గా ఈరోజు నుంచి ఈ చిత్రం అనేక స్ట్రీమింగ్ యాప్స్ లో అందుబాటులోకి వచ్చింది. మరి మెయిన్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్స్ లో ప్రైమ్ వీడియో, బుక్ మై షో, ఐ ట్యూన్స్, యూట్యూబ్ వంటి కొన్ని మెయిన్ ప్లాట్ ఫామ్ లలో రెంటల్ గా స్ట్రీమింగ్ కి వచ్చింది. మరి అప్పుడు చూడని వారు ఇప్పుడు చూడాలి అనుకుంటే ఇప్పుడు చూడవచ్చు.

## ఎంటర్ టైన్ మెంట్ వరల్డ్ మీడియానే షేక్ చేస్తోంది!




ఇండియాలో ఎంటర్ టైన్ మెంట్ అన్నది ఎంత కీలకంగా మారింతో చెప్పాల్సిన పనిలేదు. హాలీవుడ్ తర్వాత వరల్డ్ వైడ్ అంతగా ఫేమస్ అయింది భారతీయ చిత్ర పరిశ్రమలే. బాలీవుడ్.. టాలీవుడ్.. కోలీవుడ్..శాండిల్ వుడ్... మాలీవుడ్అంటూ ఇండియాలో ఉన్న అన్నిరకాల ఉడ్ చిత్రాలు ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్నాయి. ముఖ్యంగా తెలుగు సినిమాలో వరల్డ్ వైడ్ గా సత్తా చాటుతోన్న వైనం అంతకంతకు భారతీయ చిత్ర పరిశ్రమ స్థాయిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా చేస్తుంది. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ లాంటి సినిమాలు భారతీయ పరిశ్రమకి రెండు కళ్లలా నిలిచాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ లాంటి నటులకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ ఉండటం సహా ఎన్నో కారణాలు ఇండియాన్ ఇండస్ట్రీని పతాక స్థాయికి తీసుకెళ్తున్నాయి. అంతర్జాతీయ చలన చిత్రోత్సాంవాల్లోనూ ఏటా భారతీయ పరిశ్రమల నుంచి ఎంపిక అవుతోన్న చిత్రాల సంఖ్య వరల్డ్ వైడ్ గా గుర్తింపు ను అంతకంతకు రెట్టింపు చేస్తుంది. తాజాగా పనాజీలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ పెస్టివల్ ఆఫ్ ఇండియా 54వ చలన చిత్రోత్సవంలో పాల్గొన్న సమాచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ భారతీయ పరిశ్రమని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద మీడియా ఎంటర్ టైన్ మెంట్ మార్కెట్ గా భారత్ అవతరించబోతుందన్నారు. దేశం ఆర్థిక పరంగా ఐదవ స్థానంలో ఉంది. మీడియా...వినోద పరంగా మూడవ స్థానంలో కొనసాగుతున్నాం. సినిమా విధానం మారింది. దాన్ని రిలీజ్ చేయానికి కొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నాయి. ఓటీటీ వంటి మాధ్యమాలు ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సినిమాని ఇంకా గొప్ప స్థాయికి తీసుకెళుతున్నాయి. కొత్త ఆవిష్కరణలు ప్రదర్శించడానికి తొలిసారిఫిల్మ్ బజార్ ని నిర్వహిించాం. ఓటీటీ వెబ్ సిరీస్ లకు పురస్కారాలు అందజేయడం సంతోషంగా ఉంది అన్నారు.


## తండ్రి 16ఏళ్ల కల నిజం చేసిన రామ్ చరణ్..!



తాజాగా మూవీకి సంబంధించిన రామ్ చరణ్ కటౌట్ ఇంటర్నేషనల్ ఫిలింఫెస్టివల్ లో ప్రదర్శించబడింది. ఈ అరుదైన ఘనతతో మరోసారి చరణ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. మెగాస్టార్ వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్ పలు విజయవంతమైన సినిమాలతో తన తండ్రి స్టార్ డమ్ కి నిజమైన వారసుడయ్యాడు. ఇక తాజాగా తన కోరికను నెరవేర్చినందుకు కొడుకు పట్ల చిరు ఎంతో గర్విస్తున్నారు. సినిమాలో అల్లూరి సీతారామరాజు పాత్రలో రామ్ చరణ్ తన నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు తన తండ్రి 16ఏళ్ల కలను నిజం చేశాడు చరణ్. 2007లో తెలుగు చిత్ర పరిశ్రమ 75 ఏళ్ల వేడుకయిన వజ్రోత్సవం వేదికపై చిరంజీవి ప్రసంగిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' నేను గోవా ఫిలిం ఫెస్టివల్ కి వెళ్ళినప్పుడు అక్కడ తెలుగు నటీ నటులు అయిన ఎస్వీఆర్,ఎన్టీఆర్, ఏఎన్నార్ ల ఫోటోలు చూడలేదని, తెలుగు కళాకారులకు తగిన గౌరవం లభించడం లేదని' చిరంజీవి వ్యాఖ్యానించారు. కట్ చేస్తే, మళ్లీ ఇన్నేళ్ల తర్వాత గోవా ఫిలిం ఫెస్టివల్లో తెలుగు హీరో ఫోటో కనిపించింది. అది కూడా మెగాస్టార్ వారసుడైన రామ్ చరణ్ ఫోటో కనిపించడం విశేషం. ఈ సంవత్సరం 54వ అంతర్జాతీయ చలనచిత్రంలో RRR నుండి అల్లూరి సీతారామరాజు గెటప్ లో రామ్ చరణ్ ఉన్న ఫోటో కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించినఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. గోవా ఫిలిం ఫెస్టివల్ ఎంట్రీ గేటు వద్ద రామ్ చరణ్ మరియు అనుష్క ఫోటోలు కనిపించాయి. దీంతో మెగా ఫ్యాన్స్ రామ్ చరణ్ ఫోటో ని చూసి ఎంతో ఆనందించారు. ఆ ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ 'తండ్రి కలం నిజం చేసిన కొడుకు' అనికామెంట్స్ చేస్తున్నారు. కాగా 53వ ఫిలిం ఫెస్టివల్ లో గత ఏడాది 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డును మెగాస్టార్ చిరంజీవి అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఈ ఏడాది ఫిలిం ఫెస్టివల్ లో తెలుగు నుంచి ఎవరికి

## పవన్ మూవీ గురించి బాలీవుడ్ స్టార్ కామెంట్స్





పవన్ కళ్యాణ్ ప్రస్తుతం చేస్తున్న సినిమా ల్లో 'ఓజీ' సినిమా ఒకటి అనే విషయం తెల్సిందే. సాహో సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా లో పవన్ కళ్యాణ్ ను విభిన్నమైన పాత్రలో చేయబోతున్నట్లుగా మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్ తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లుగా ఇప్పటికే క్లారిటీ వచ్చింది. ముఖ్యంగా బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ మొదటి సారి తెలుగు సినిమా లో ఓజీ ద్వారా కనిపించబోతున్నాడు. సుజీత్ పట్టుబట్టి, కాస్త ఎక్కువ పారితోషికం అయినా పర్వాలేదు అంటూ ఆయనను తీసుకుని వచ్చాడు.. ఈ సినిమాలోని పాత్రకు ఆయనను ఒప్పించాడు అంటూ సమాచారం అందుతోంది ఓజీ సినిమా గురించి ఇమ్రాన్ తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేయడం జరిగింది. ఓజీ సినిమా అనేది చాలా ప్రతిష్టాత్మకమైన సినిమాగా సుజీత్ రూపొందిస్తున్నాడు. సినిమా కోసం సుజీత్ ఒక విభిన్నమైన ప్రపంచాన్ని క్రియేట్ చేశాడు. ఆ ప్రపంచంలో తన పాత్ర చాలా బాగుంటుందనే నమ్మకంను వ్యక్తం చేయడం జరిగింది. తెలుగు ప్రేక్షకులకు నేను ఎవరో తెలిసి ఉండకపోవచ్చు. కానీ ఈ సినిమా తో కచ్చితంగా నేను వారికి ఎప్పటికీ గుర్తుండి పోతాను అన్నట్లుగా ఇమ్రాన్ హష్మీ ధీమా వ్యక్తం చేశాడు. ఈ సినిమా లో పవన్ కు జోడీగా ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తోంది. దానయ్య ఈ సినిమా ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న విషయం తెల్సిందే.

## సూర్య మరో వినూత్న సినిమా రీ రిలీజ్ ప్లానింగ్.!



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య హీరోగా దిశా పటాని హీరోయిన్ గా దర్శకుడు శివ కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న క్రేజీ చిత్రం "కంగువ" కోసం తెలిసిందే. మరి ఈ సినిమా షూట్ లో బిజీగా ఉన్న సూర్య నుంచి గత కొన్నాళ్ల కితమే తన క్లాసిక్ హిట్ చిత్రం "సూర్య సన్నాఫ్ కృష్ణన్" రీ రిలీజ్ అయ్యి సెన్సేషనల్ హిట్ అయ్యింది. అయితే సూర్య నటించిన ఎన్నో వినూత్న చిత్రాల్లో ఒకటైన "వీడొక్కడే" చిత్రం కూడా ఇప్పుడు రీ రిలీజ్ కి రాబోతున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఈ సినిమాకి కే వి ఆనంద్ దర్శకత్వం వహించగా తమిళ్ సహా తెలుగులో కూడా ఈ సినిమాలో భారీ హిట్ అయ్యింది. అయితే ఇప్పుడు మళ్ళీ సినిమా రిలీజ్ రానుంది. అయితే ఈ సినిమాని వచ్చే ఏడాదిలో ప్లాన్ చేస్తున్నారట. మరి డేట్ ఇతర వివరాలు ఇంకా రావాల్సి ఉన్నాయి. ఇక ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్ గా నటిస్తుండగా హారిస్ జై రాజ్ సెన్సేషనల్ ఆల్బమ్ ని అందించాడు.



## బన్నీ తో ఆరోజు కోసం హీరోయిన్ వెయిటింగ్!





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నేడు పాన్ ఇండియా స్టార్. పుష్పరాజ్ పాత్రతో ఆయనలో సిసలైన నటుడు బయటపడ్డాడు. తెలుగు పరిశ్రమ నుంచి ఏ నటుడు సాధించిన అరుదైన ఘనత సాధించాడు. జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన తొలి తొలుగు నటుడిగా టాలీవుడ్ లో చరిత్ర సృష్టించాడు. గంగోత్రితో మొదలైన సినీ ప్రయాణం పుష్ప వరకూ ఎంతో సక్సెస్ ఫుల్ గా సాగింది. పుష్ప-2 తో మరోసారి ఇండియాని షేక్ చేయడానికి రెడీ అవుతున్నాడు. అలాగని తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించే కమర్శియల్ స్టోరీలకు దూరంగా కాలేదు. ఓవైపు పాన్ ఇండియా సినిమాలు చేస్తూనే తెలుగు ప్రేక్షకుల్ని అలరించే కమర్శియల్ కంటెంట్ తోనూ ముందుకు రావడానికి సంసిద్దంగా ఉన్నాడు. పుష్ప-2 తర్వాత త్రివిక్రమ్ తో చేయబోయేది అలాంటి సినిమానే. అలా రెండు రకాల జోనర్ చిత్రాల్ని కెరీర్ లో భాగం చేసాడు. తాజాగా యువ నటి సీరత్ కపూర్ బన్నీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బన్నీ నాకు వ్యక్తిగతంగా తెలుసు. తెరపై ఆయన ఎనర్జీ అందరం చూశాం. కానీ అతడి గురించి పర్సనల్గా తెలుసుకునే అవకాశం కొందరికి మాత్రమే వస్తుంది. అంత పెద్ద స్టార్ అయినా.. ఎంతో వినయం, వినమ్రలతో ఉంటాడు. తనతో ఉంటే సొంత మనిషితో ఉన్నట్లు ఉంటుంది. కొందరి అలవాట్లు నన్నెంతో ఆకర్షిస్తాయి. ఆ కేటగిరీలో అల్లు అర్జున్ ఒకరు. తనలో ఓ స్పార్క్ ఉంటుంది. నేను తనతో కలిసి పనిచేసే రోజు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అంది.

పుష్ప-2 లో సీరత్ కపూర్ ఓ ప్రత్యేక గీతంలో కనిపిస్తుందనే ప్రచారం సాగుతుంది. కానీ ఇంతవరకూ చిత్ర యూనిట్ అధికారిక సమాచారం లేదు. మరి అమ్మడి మాటలు సుకుమార్ విని అలాంటి అవకాశం ఏదైనా ఇస్తున్నాడా? అన్నది చూడాలి. రన్ రాజా రన్తో తెలుగు పరిశ్రమకు పరిచయమైన సీరత్ కపూర్ టైగర్, రాజు గారి గది2 లాంటి చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.